తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

ఆదివారం, ఆగస్టు 03, 2025 | సంపుటి-1 సంచిక-234 పేజీలు-13

The Largest Readers Local Digital Daily



## రెచ్చగొట్టే నేతలు..

# బలవుతున్న కార్యకర్తలు



- ఆగమవుతున్న కుటుంబాలు
- పార్టీల కోసం బాహాబాహీ
- పోలీస్ స్టేషన్ల చుట్టూ ప్రదక్షిణలు
- కేసుల కోసం ఆస్తుల అమ్మకం
- కేసులైనా పట్టించుకోని నేతలు
- కార్యకర్తల బతుకులు ఆగమ్యగోచరం
- అన్ని పార్టీల్లో నెలకొన్న కార్యకర్తల దుస్థితి

ఏ పార్టీకైనా... ఏ నాయకునికైనా కార్యకర్తలే కొండంత బలం... వారే లేకుంటే పార్టీలు, నాయకుల మనుగడ కష్టం.. ఎన్నికలొచ్చినప్పుడల్లా తమ నాయకుని గెలుపు కోసం రాత్రింబవళ్ళు తిండి, నిద్ర లేకుండా కష్టపడుతుంటారు..తమ నాయకుడు గెలిస్తే తామే పదవిని పొందినంత సంబరపడి పోతుంటారు... తమ నేతను ఎవరైనా విమర్శించినా, తిట్టినా తట్టుకోలేరు.. పక్కింటి వాడైనా శత్రువుగా మారిపోతాడు.. అంతటి నమ్మకాన్ని, విశ్వాసాన్ని కార్యకర్తలు కలిగి వుంటారు.. అయితే ఏ ఎండకాగొడుగు పట్టే నాయకులు అంతో ఇంతో బాగుపడుతున్నారు.. పదవులు పొందుతున్నారు.. నాయకులుగా ఎదుగుతున్నారు. అంతేగానీ ఆది నుంచి జెండా మోసిన కార్యకర్త అడుగడుగునా మోసపోతున్నాడు. రాజకీయాల్లో ఆగమవుతున్నాడు. రెచ్చగొట్టే నాయకుల చేతుల్లో బలవుతూ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు.

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

వివరాలు 3లో





4

# బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల రసాభాస

## హత్నూరలో ఉద్రిక్తత మధ్య రేషన్ కార్డుల పంపిణీ

- సీఎం ఫెక్సీ పాలాభిషేకాన్ని అడ్డుకున్న బీఆర్ఎస్
- బీఆర్ఎస్ నాయకులపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు
- పోలీసులపై కాంగ్రెస్ నేతల గరంగరం
- కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ నేతలు
- కార్యకర్తల కోసం పోలీస్ స్టేషన్‌కు తరలివచ్చిన నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు



# దోస్త్ మేరా దోస్త్

- స్నేహానికన్న మిన్న లోకాన లేదురా..
- జీవితంలో మధుర జ్ఞాపకం
- నేడు ప్రపంచ స్నేహితుల దినోత్సవం

2

సృష్టిలో రెండు అక్షరాల తీయని బంధమే స్నేహం.. ప్రతి మనిషి జీవితంలోనూ ఏ ప్రతిఫలాన్ని ఆశించనిది స్నేహబంధం ఒక్కటే.. నిజమైన స్నేహితుడు తోడుంటే ఆయుధం ఉన్నంత ధైర్యం ఉంటుంది.. కన్నవారి తోడును కట్టుకున్న వారి తోను తోబుట్టువున వారితోను కడుపున పుట్టిన వారితోనూ చెప్పుకోలేని విషయాలను సైతం స్నేహితులతో పంచుకోవడమే స్నేహం గొప్పతనం..

- గుమ్మడిదల (సిరి న్యూస్)







6

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది
- ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం
- స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి
- ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్
- రెండోరోజు కొనసాగిన జనహిత పాదయాత్ర
- 42 శాతం బీసీ రిజర్వేషన్లపై కేంద్రం పై వత్తిడి చేస్తున్నాం
- ఎస్సి వర్గీకరణను సాధించాం

## పాకిస్థాన్‌కు ఏజెంట్లుగా

# యూపీఏ నాయకులు

- హిందుమతం మీద సిస్టమెటిగ్గా దాడి జరుగుతుంది
- గుడిసొమ్ము తింటే రాముడే శిక్షిస్తాడు
- కోదండ రామాలయాన్ని దేవాదాయ శాఖ పరిధిలోకి తెస్తే ఎందకైనా వెళ్తా
- రాముని జోలికొస్తే రఘునందనుడు చూస్తూ ఊర్కోడు
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు

6



# వెంకన్న సన్నిధిలో నిత్య అన్నదానం

- అన్నదాన భవనం కు కావాల్సిన గ్రానెట్ ను అందజేస్తా
- భవన నిర్మాణపనులను పరిశీలించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు





**సిద్దిపేట రూరల్,ఆగస్టు 2 (సిరి న్యూస్) :** పట్టణం లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో జరుగుతున్న శ్రావణ మాస పవిత్ర ఉత్సవాల్లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొని స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం ప్రాంగణం లో నిర్మిస్తున్న అన్నదాన సత్ర నిర్మాణ పనులను పరిశీలించారు. స్వామి వారి సేవలో భక్తులకు నిత్యాన్నదానం నిర్వహించేలా చూడాలన్నారు. భవన నిర్మాణ పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా భవనం కు అవసరమగు గ్రానెట్ ను విరాళంగా ఇస్తానని, వచ్చే వారం..పది రోజుల్లో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. భవనం అద్భుతంగా నిర్మాణం చెపట్టాలని సూచించారు. ఆలయం లో వైద్య శిభిరాన్ని ప్రారంభించారు. స్వామి ని దర్శించుకున్న సందర్భంలో ఆలయ అర్చకులు వేద ఆశీర్వాదం అందించారు.



# ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా

- సంతోషిమాత ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట టౌన్, ఆగస్టు 2 (సిరి న్యూస్) :** శ్రావణ మాసం సందర్భంగా సిద్దిపేట పట్టణం లోని శ్రీ సంతోషి మాత దేవాలయ వార్షికోత్సవాల్లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా జరిగిన పూర్ణహుతి కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రావణ మాసం శ్రీ సంతోషి మాత అమ్మవారికి ప్రత్యేక మాసమన్నారు. ఆడపడుచులు భక్తి శ్రద్ద లతో ఎంతో పవిత్రతో అమ్మవారిని కొలుస్తారని,ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ది చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అర్చకులు ఆశీర్వచనం చేశారు.

# మానసిక ఒత్తిడి తగ్గిస్తుంది యోగ

- ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదు
- యోగ పోటీ కార్యక్రమంలో

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట టౌన్,ఆగస్టు 2 (సిరి న్యూస్) :** మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు యోగ ఎంతో దోహదపడుతుందని మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. పట్టణం లో విపంచి కళానిలయం లో జరిగిన మహిళా యోగ పోటీ కార్యక్రమమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,కరోనా ప్రజల జీవితాల్లో అనేక మార్పులను తెచ్చిందని,మన రోజూవారి దినచర్యలో మార్పు ఉండాలని,ఆరోగ్యం పట్ల క్రమశిక్షణ ఉండాలని, ఆరోగ్యానికి మించిన ఆస్తి లేదన్నారు.




అభివృద్ధి అంటే నాలుగు కాలేజీలు, నాలుగు రోడ్లు, నాలుగు స్టేడియంలు కట్టడం కాదని,ప్రజల జీవన ప్రమాణాలు మారాలన్నారు. ఆరోగ్య సిద్దిపేటే..అభివృద్ధి సిద్దిపేట అని,ప్రజలు ఆరోగ్యంగా ఉండటం కూడా అభివృద్ధిలో భాగమేనన్నారు.లక్షలు ఖర్చుపెట్టి హాస్పిటల్లో నయం చేసుకునే కన్నా స్వీయ క్రమశిక్షణతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. పిల్లలు ఫిజికల్ గేమ్స్ ఆడటం మానేసారని..ఆన్లైన్ గేమ్స్ మొదలు పెట్టారని..ఇవ్వాళ తల్లులు కూడా పిల్లలకు స్మార్ట్ ఫోన్ ఇవ్వడం..పిల్లలకు అన్నం తినిపించడం ఈజీ అయ్యింది కానీ అది మంచిది కాదన్నారు. మంచం మీద పడ్డాక ఎంత బాధ పడ్డా ఏం లాభం లేదని,అందుకే తప్పకుండా అందరూ యోగా చేయడం నేర్చుకోవాలని కోరారు.

# దోస్త్ మేరా దోస్త్

- స్నేహానికన్న మిన్న లోకాన లేదురా
- జీవితంలో మధుర జ్ఞాపకం
- నేడు ప్రపంచ స్నేహితుల దినోత్సవం



సృష్టిలో రెండు అక్షరాల తీయని బంధమే స్నేహం ప్రతి మనిషి జీవితంలోనూ ఏ ప్రతిఫలాన్ని ఆశించనిది స్నేహబంధం ఒక్కటే నిజమైన స్నేహితుడు తోడుంటే ఆయుధం ఉన్నంత ధైర్యం ఉంటుంది కన్నవారి తోడును కట్టుకున్న వారి తోను తోబుట్టువున వారితోను కడుపున పుట్టిన వారితోనూ చెప్పుకోలేని విషయాలను సైతం స్నేహితులతో పంచుకోవడమే స్నేహం గొప్పతనం ఈ సృష్టిలో నా అనే వారు బంధువులు లేని వారు ఉంటారేమో గానీ స్నేహితులు లేని వారు ఉండరు చెప్పడంలో అతిశయోక్తి లేదు సృష్టిలో అత్యంత తీయమైనా భావన స్నేహం ఉడుదురులతో సంబంధం లేకుండా జీవితంలో చివర వరకు తోడుగా నిలిచేది స్నేహితులే కోట్ల సంపాదన ఉన్న హృదయంలో స్థానం పొందే ఒక్క స్నేహితుడు ఉంటే చాలని పెద్దలు చెప్తుంటారు.

గుమ్మడిదల (సిరి న్యూస్)

## ప్రతి సంవత్సరం హోలీ పండుగ రోజు కలుసుకుంటాం

ప్రతి సంవత్సరం రంగుల (హోలీ) పండుగ రోజు స్నేహితుల మందరము ఒకచోట కలుసుకుంటాం. 2008 - 2009 బ్యాచ్ 10వ తరగతి స్నేహితుల మందరం ప్రతి రంగుల పండుగ రోజు అందరం మంబాపూర్ గ్రామంలోని మా మిత్రులని కలిసి అందరం రంగులు చల్లుకుని ప్రతి ఏటా తప్పకుండా ఫోటో దిగి మా జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటామని పైస ఆంజనేయులు ప్రభాకర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి (గుమ్మడిదల ), సురేష్(కానుకుంట ) శేఖర్(మంబాపూర్) తెలిపారు.



## దూర దూరంగా ఉంటూ..

సెల్ ఫోన్, ఇంటర్నెట్ లు వచ్చిన తర్వాత స్నేహ బంధాలు బలహీన పడుతున్నాయని ఆవేదన సర్వత్ర వ్యక్తం అవుతున్నాయి. ఇలాంటి వెసులు బాట్లు లేనప్పుడు తరచూ కలుసుకునే స్నేహితులు ఇప్పుడు ఆ పని చేయలేకపోతున్నారు ప్రత్యక్షంగా కలుసుకోవడం ఇప్పుడు తగ్గిపోయింది. సెల్ ఫోన్లు, ఫేస్బుక్లలో కామెంట్ల ద్వారానో కృత్రిమ స్నేహస్తాలను అందిస్తుంది.



## రక్త బంధం కన్నా మిన్న.. 40 సంవత్సరాల ఫ్రెండ్ షిప్

## పుట్ట నర్సింగ్ రావు, పడమటి మహిపాల్ రెడ్డి

రక్త బంధం కన్నా స్నేహ బంధం గొప్పది. స్నేహం ఎంతో పవిత్రమైనది. స్నేహమంటే ఆప్యాయతకు చిన్నం. ఒకరికి ఒకరు సహాయపడటమే స్నేహం. ఆపద కాలంలో సహాయపడే వాడే నిజమైన స్నేహితుడు. తాము ఒకటవ తరగతి నుండి ప్రస్తుత రోజుల వరకు కూడా తమ స్నేహం ఒకటిగానే కొనసాగుతుంది. చదువుకున్న రోజుల తర్వాత ఇద్దరం చిన్న చిన్న వ్యాపారాలు మొదలుపెట్టి నేడు రాజకీయంలో సైతం ఒకే పార్టీలలో కొనసాగుతూ ముందుకు పోతున్నాం. మా బంధం విడదీయలేనిది. దాదాపు 40 సంవత్సరాలుగా మా స్నేహబంధం కొనసాగుతుంది. ఎంతోమంది విడదీయడానికి ప్రయత్నం చేసిన మా బంధం బలమైనది.

## కష్టాలలో తోడుండేవాడే నిజమైన స్నేహితుడు

## ఆరేటి ధనుంజయ్ ముదిరాజ్

కష్టాలు ఆపదలు వచ్చిన సమయంలో వెన్నంటి ఉండేవాడే నిజమైన స్నేహితుడు. స్నేహం ఎంతో పవిత్రమైనది. మంచి స్నేహితులను కలిగి ఉండడం మా అదృష్టం. ఆత్మీయ బంధం కన్నా మిన్నగా నిలిచే స్నేహ బంధాన్ని కలకాలం కాపాడుకోవాలి. ప్రతిరోజు సాయంత్రం నా చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉంటుంది. కొన్ని సందర్భాలలో పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని సంతోషం వ్యక్తం చేసుకుంటాం.





# రెచ్చగొట్టే నేతలు..

# బలవుతున్న కార్యకర్తలు

## ఆగమవుతున్న కుటుంబాలు...

రాజకీయ పార్టీల మధ్య విద్వేషాలు, వైషమ్యాలు ఎన్ని ఉన్నా బలవుతున్నది మాత్రం నిజమైన కార్యకర్తలే. సమాజంలో పార్టీల మధ్య విబేధాలు ఉన్నా అంతర్గతంగా అధికార, ప్రతిపక్ష నేతలు కలిసే ఉంటారు..కలిసే వ్యాపారాలు చేస్తారు..రాజకీయాన్ని వారికి అనుకూలంగా మలుచుకుంటారు. ఎటొచ్చీ కార్యకర్తలకే గుదిబండగా మారుతోంది. తన నేత కోసమే, పార్టీ కోసమో, లేక నేతల మెప్పు కోసమో పాకులాడి పోలీసు కేసులను ఎదుర్కొంటున్నారు. కేసుల నుంచి బయటపడడానికి ఆస్తులను కూడా అమ్ముకోవాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో నేతలు కార్యకర్తలను సరిగా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పార్టీని, నాయకుని నమ్ముకున్న కార్యకర్తకు సరియైన న్యాయం మాత్రం కలగడం లేదనేది వాస్తవం.

- ఆగమవుతున్న కుటుంబాలు
- పార్టీల కోసం బాహాబాహీ
- పోలీస్ స్టేషన్ల చుట్టూ ప్రదక్షిణలు
- కేసుల కోసం ఆస్తుల అమ్మకం
- కేసులైనా పట్టించుకోని నేతలు
- కార్యకర్తల బతుకులు ఆగమ్యగోచరం
- అన్ని పార్టీల్లో నెలకొన్న కార్యకర్తల దుస్థితి

**ఏ పార్టీకైనా... ఏ నాయకునికైనా కార్యకర్తలే కొండంత బలం... వారే లేకుంటే పార్టీలు, నాయకుల మనుగడ కష్టం.. ఎన్నికలొచ్చినప్పు డల్లా తమ నాయకుని గెలుపు కోసం రాత్రింబవళ్ళు తిండి, నిద్ర లేకుండా కష్టపడుతుంటారు..తమ నాయకుడు గెలిస్తే తామే పదవిని పొందినంత సంబరపడి పోతుంటారు... తమ నేతను ఎవరైనా విమర్శించినా, తిట్టినా తట్టు కోలేరు.. పక్కింటి వాడైనా శత్రువుగా మారిపోతాడు.. అంతటి నమ్మకాన్ని, విశ్వాసాన్ని కార్యకర్తలు కలిగివుంటారు.. అయితే ఏ ఎండకా గొడుగు పట్టే నాయకులు అంతో ఇంతో బాగుపడు తున్నారు.. పదవులు పొందుతున్నారు.. నాయకులుగా ఎదుగుతున్నారు. అంతేగానీ ఆది నుంచి జెండా మోసిన కార్యకర్త అడుగడుగునా మోసపోతున్నాడు. రాజకీయాల్లో ఆగమవుతున్నాడు. రెచ్చగొట్టే నాయకుల చేతుల్లో బలవుతూ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు.**

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

## రాజకీయ సేవకులుగా కార్యకర్తలు

కొందరు కార్యకర్తలు బయట గొప్పలు చెప్పుకోవడానికి అలవాటు పడి రాజకీయాలు వదులుకోలేక పోతున్నారు. అప్పులు చేసి నాయకుడుగా చలామణి కావడం మానుకోలేక పోతున్నాడు. నిత్యం తెల్లబట్టలు వేసుకోవాలి..ఉదయమే రాచకార్యం వెలగబెట్టినట్లు ఇంట్లో నుంచి వెళ్లాలి..ఇంట్లో ఉన్నవాళ్ళు తింటున్నారా ? తనకోసం ఎదురుచూస్తారనే ఆలోచన ఉండదు. గతంలో గ్రామ స్థాయి నుంచి మండల, జిల్లా స్థాయి వరకు నాయకులకు ఏవో పనులు ఉండేవి. అభివృద్ధి పేరిట విడుదలయ్యే నిధులతో చిన్నాచితక పనులు చేసేవారు. కానీ ఇప్పుడు అవి కూడా లేకుండా పోయాయి. ఆదాయం రూపాయి రాదు..అయినా పార్టీ జెండా మోస్తూనే ఉంటారు. గతంలో లేని ఇప్పుడు కొత్తగా కార్యకర్తలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో పోలీసు కేసులు అదనం. ఇప్పటి రాజకీయాల్లో ఇది ఒక నూతన పోకడ. రాజకీయ పార్టీల కార్యకర్తలు ఎప్పుడు ఏ కేసుల్లో ఎదుర్కొంటారో తెలియదు. అధికార పార్టీపై ఏం మాట్లాడినా సరే కేసులు ఎదుర్కోవాల్సిందే. ఏం మాట్లాడకుండా ఉన్నా, మాట్లాడిన నాయకుడి పక్కన ఉన్నా చాలు కేసుల్లో ఇరుక్కోవాల్సిందే. ఇన్ని నిర్బంధాల మధ్య రాజకీయం చేసినా, కేసులు ఎదుర్కొన్నా, పోలీసు దెబ్బలు తిన్నా కేసులకు ఎన్ని డబ్బులు ఖర్చయినా వారికి సరియైన రాజకీయ న్యాయం జరుగుతుందా అంటే అదీలేదు. పైగా పదవి ఎందుకు ఇవ్వరని నిలదీసే హక్కు కూడా కార్యకర్తలకు ఉండదు.

## నర్సాపూర్ నియోజకవర్గంలో నిత్యం గొడవలే

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో ఇలాంటి వ్యవహారం జోరుగా సాగుతోంది. ఇక్కడ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా సునీతారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దీంతో అధికార పార్టీ కాంగ్రెస్ కార్యకర్తలకు, బీఆర్ఎస్ కార్యకర్తలకు మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. నియోజకవర్గంలోని ఏ మండలంలో ఏ కార్యక్రమం జరిగినా అక్కడ ఇరు పార్టీలకు చెందిన కార్యకర్తల మధ్య విబేధాలు వెలుగులోకి వస్తున్నాయి. దీంతో పోలీసు కేసుల వరకు వెళ్తోంది. ఇక్కడ నష్టపోతున్నది కార్యకర్తలే అన్నది స్పష్టమవుతోంది. తాజాగా హత్నూర మండలంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతారెడ్డి కార్డుల పంపిణీ చేస్తుండగా కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేయడానికి సిద్ధమవగా బీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. దీంతో సీఎం ఫ్లెక్సీ చింపారని బీఆర్ఎస్ కార్యకర్తలపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇలాంటి ఘటనలు నియోజకవర్గంలో ప్రతీచోట జరుగుతూనే ఉన్నాయి. ఒక్క నర్సాపూర్ నియోజకవర్గంలోనే కాకుండా ఉమ్మడి మెదక్ జిల్లాలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంటున్నాయి. ఏదిఏమైనా కేసులు, గొడవలు, కక్షలు, పగల మధ్య ఆయా పార్టీల కార్యకర్తలే నలుగుతున్నారనేది వాస్తవం.

---

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా ఎగురవేయాలి

### మెదక్ ఎంపీ రఘునందన్ రావు

**వెల్దుర్తి ఆగస్టు 2 (సిరి న్యూస్) :** వెల్దుర్తి మండలం ఎద్దులపల్లి గ్రామంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఏబీవీపీ కన్వీనర్, కందడి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో 150 మంది యువకులు బిజెపిలో చేరిక కార్యక్రమానికి మెదక్ ఎంపీ రఘు నందన్ రావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈసందర్భాగా ఆయన మాట్లాడుతూ, గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు పరిపాలన చేసిన వెల్దుర్తి మండలంలోని ఎద్దులపల్లి గ్రామానికి ఏ దిక్కు చూసినా రోడ్డు లేకపోవడం సిగ్గుచేటని మెదక్ ఎంపి రఘు నందన్ రావు,గత బి ఆర్ ఎస్ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాల పై మండిపడ్డారు. గతంలో సర్పంచులు వాళ్లే ఎంపిటీసీలు ఎమ్మెల్యేలు మంత్రులు కూడా వాళ్ళే ఉండి కనీసం మెదక్ జిల్లా కేంద్రానికి వెల్దుర్తి మండలం నుంచి డబల్ రోడ్డును వేయకపోవడం ఎంత సిగ్గుచేటని రఘునందన్ రావు మండిపడ్డారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆరు గ్యారంటీలతో, 420 హామీలతో ప్రజలను ఆదుకుంటామని కాంగ్రెస్ మాయమాటలు, అబద్ధాలు చెప్పి ప్రజానీకాన్ని మోసం చేసి 18 నెలలు గడుస్తున్న కాలక్షేపం తప్ప ప్రజలకు చేసింది ఏం లేదని ఎద్దేవా చేశారు. మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి ఎన్నిసార్లు మెదక్ వచ్చిన, వెల్దుర్తి మెదక్ రోడ్డును మంజూరు చేయకపోవడంపై ఇదేనా మీ ప్రజా పాలన అంటూ మండిపడ్డారు. వెల్దుర్తి మండల వాళ్ళు ఎక్కడ కలిసినా మాకు రెండు బస్సులు వెల్దుర్తి,మెదక్ రోడ్డు మంజూరు చేయించాలని పదేపదే అడగడంతో ఈరోజు మారుమూలన ఈ గ్రామానికి విచ్చేసి గ్రామస్తులు ముందర చెప్తున్నాను ఆరు నూరైనా ఈ గ్రామానికి రోడ్డు మంజూరు చేయించి త్వరలోనే మళ్లీ వస్తానని అన్నారు. ప్రస్తుతం త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం మళ్లీ కాంగ్రెస్ సర్కార్ లబ్ధి పొందడానికి కుటిలప్రయత్నాలు, రాజకీయాలు మొదలుపెట్టిందన్నారు. మీరు ఎన్ని కుటిల ప్రయత్నాలు చేసినా గ్రామాల్లో ప్రజలు మిమ్మల్ని నమ్మేటట్లు లేరని, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్, జిల్లా నాయకుడు మురళి యాదవ్ , పాప గారి రమేష్ గౌడ్, వెల్దుర్తి మండల బిజెపి అధ్యక్షుడు దాసు, మండల ఉపాధ్యక్షుడు బాలకిషన్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంగడిపేట శ్రీనివాస్ గౌడ్, మండల నాయకులు చెంది నర్సింలు కర్ర వెంకటేశం, నాయకులు శివ, శేఖర్ గౌడ్, నవీన్ పటేల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్‌ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల రసాభాస

## హత్నూరలో ఉద్రిక్తత మధ్య రేషన్ కార్డుల పంపిణీ

- సీఎం ఫెక్సీ పాలాభిషేకాన్ని అడ్డుకున్న బీఆర్ఎస్
- బీఆర్ఎస్ నాయకులపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు
- పోలీసులపై కాంగ్రెస్ నేతల గరంగరం
- కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ నేతలు
- కార్యకర్తల కోసం పోలీస్ స్టేషన్‌కు తరలివచ్చిన నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు





**హత్నూర, ఆగస్టు 2(సిరిన్యూస్):** సంగారెడ్డి జిల్లా హత్నూర మండల కేంద్రంలో నూతన రేషన్ కార్డులు, షాదీముబారక్, కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమం రసాభాసగా మారింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకొని ఉద్రిక్తతకు దారితీసింది. దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి పలువురు కార్యకర్తలను అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళ్తే..హత్నూరలోని రైతువేదికలో అధికారులు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్క్రమ ానికి స్థానిక ఎమ్మెల్యే సునీతారెడ్డితో పాటు బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ఫెక్సీకి పాలాభిషేకం చేయడానికి కాంగ్రెస్ కార్యకర్తలు ఉపక్రమించగా బీఆర్ఎస్ నాయకులు అడ్డుకున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. పాలాభిషేకం చేయకుండా సీఎం ఫెక్సీని తొలగించే ప్రయత్నం చేయగా ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఒక్కసారిగా వేదిక గందరగోళంగా మారిపోయింది. ఇరువర్గాలు ఒకరిపై ఒకరు నినాదాలు, విమర్శలు చేసుకున్నారు. దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి ఎలాంటి గొడవ జరగకుండా నాయకులను చెదరగొట్టారు. కాగా సీఎం ఫెక్సీని బీఆర్ఎస్ నాయకులు చించివేశారని హత్నూర పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేయడంతో పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలను అరెస్టు చేసి సాయంత్రం వదిలివేశారు.

### పాలాభిషేకానికి వ్యతిరేకం కాదు ఎమ్మెల్యే సునీతారెడ్డి

ఎమ్మెల్యే సునీతారెడ్డి కొత్త రేషన్ కార్డు పత్రాలు, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంప్రదాయంగా చేయాల్సిన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజకీయంగా లబ్ధి పొందాలని కుట్ర పన్నుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చేసిన రభస వల్ల ఇబ్బందులకు గురైన ప్రజలకు క్షమాపణ కోరుతున్నానని తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు ఆలస్యం కాకుండా ఎక్కడపడితే అక్కడ రోడ్డుపైన కనిపించినా సంతకాలు చేసి ఆపకుండా పంపిస్తున్నానని తెలిపారు. హత్నూరలో జరిగిన కార్యక్రమం లో సీఎం ఫ్లెక్సీకి పాలాభిషేకానికి మేం వ్యతిరేకం కాదని, కాంగ్రెస్ పార్టీ పరంగా కాకుండా ప్రభుత్వ పరంగా చేయాలని సూచిం చారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేసే కార్యక్రమాలు బయట చేసుకోవాలని, ఇక్కడ చేసే కార్యక్రమాలు అధికారికంగా చేయాలని సూచించారు. మీ ముఖ్యమంత్రి చిత్రపటం మీరే చింపుకున్నారు అది మీకే అవమానం అంటూ విమర్శించారు. సీఎం ఫ్లెక్సీని కాంగ్రెస్ కార్యకర్తలు చింపి రాద్ధాం తం చేశారని, కాంగ్రెస్ గుండాలు ఈ కార్యక్రమాన్ని చెడగొట్టే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఎవరు తప్పు చేశారో చూడాలని, అధికార పార్టీకి తల ఊపుతుంటే పరిమాణాలు వేరేలా ఉంటాయని పోలీసులపై మండిపడ్డారు. మేము సహనం కోల్పోతే మేమేంటో చూపిస్తాం, మాతో పెట్టుకోవద్దని సునీత లక్ష్మారెడ్డి హెచ్చరించారు.

### కదంతొక్కిన కాంగ్రెస్ నేతలు... పోలీసుల నిలదీత

హత్నూరలో నిర్వహించిన కార్యక్రమంలో పోలీసులు కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను బయటకు పంపించడంతో పాటు సీఎం ఫ్లెక్సీ చించారని సమాచారం తెలుసుకున్న నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి రాజిరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మెదక్ గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి హుటాహుటిన హత్నూర వచ్చి వంద మంది కార్యకర్తలతో మీటింగ్ ఏర్పాటు చేశారు. వారందరిని తీసుకొని హత్నూర పోలీస్ స్టేషన్ వెళ్లి పోలీసులు ప్రవర్తించిన తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ జిన్నారం సీఐకి అల్టిమేటం జారీ చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులు జరుగుతుంటే, సీఎం ఫ్లెక్సీ చించి వేస్తుంటే ఏం చేస్తున్నారని గట్టిగా వాదించారు. ఇలా కార్యకర్తలతో వచ్చి పోలీస్ స్టేషన్లో మాట్లాడడం వల్ల కాంగ్రెస్ కార్యకర్తలకు మనోధైర్యంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంచినట్లయింది.

# విలీనాన్ని తక్షణమే విరమించుకోవాలి!



- కోదండ రామాలయాన్ని దేవదాయ శాఖలో విలీనం చేయడం సరైంది కాదు
- నోటీసులు ఇవ్వకుండా దొంగల్లా సీజ్ చేయడం దుశ్చర్యకు నిదర్శనం
- దేవాదాయశాఖ తక్షణమే విలినాన్ని విరమించుకోవాలి
- వెంటనే జీవోను రద్దు చేయాలి
- లేదంటే అఖిల పక్షంతో ఉద్యమం ఉధృతం చేస్తాం
- మెదక్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మా దేవేందర్ రెడ్డి

**మెదక్ కలెక్టరేట్ ఆగష్టు 2 (సిరి న్యూస్) :** రామ భక్తుల మనోభావాలు దెబ్బ తీసేలా కొదండ రామాలయాన్ని దేవాదాయ శాఖలో విలీనం చేయడం దుర్మార్గమైన చర్య అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి మండిపడ్డారు.రామ భక్తులు, హిందూ సంఘాలు, అఖిలపక్షం ఆధ్వర్యంలో ఉద్యమం ఉదృతం చేస్తామన్నారు. మెదక్ జిల్లా కేంద్రంలోని కొదండ రామాలయాన్ని దేవాదాయ శాఖలో విలినాన్ని నిరసిస్తూ శనివారం రామాలయం ముందు రహదారిపై బీఆర్ఎస్ నాయకులు, భక్తులతో బైటాయించి రాస్తారోకో చేపట్టారు.ఈ సందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి. మాట్లాడుతూ..పట్టణ ప్రజలు,భక్తుల విరాళాలతో గత 49 సంవత్సరాల క్రితం నిర్మించుకున్న దేవాలయానికి ప్రభుత్వం నేటి వరకు ఎలాంటి సహాయ సహకారాలు అందించ లేదన్నారు. దినదినాభివృద్ధి చెందిన రామాలయంలో ప్రతి సంవత్సరం సీతారాముల కల్యాణం, వేడుకలతో పాటు శ్రావణ మాసం, ధనుర్మాసం, తదితర పూజలు ఆగమ శాస్త్ర ప్రకారం భక్తుల సహకారంతో పాటు దేవాలయ కమిటీ ఆద్వర్యంలో అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయన్నారు.ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఉదయం 7 గంటలకు పోలీసుల బందోబస్తుతో దేవాదాయ శాఖ అధికారులు దొంగల్లా వచ్చి హుండీతో పాటు దర్శనత్రాన్ని ఆఫీస్ రూం,లను సీజు చేయడం సరికాదన్నారు. ఇట్టి ఆలోచనను దేవాదాయశాఖ తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం శిధిలావస్థలో గల దేవాలయాలను పట్టిచుకోకుండా భక్తుల సహకారంతో అభివృద్ధి చెందిన దేవాలయాలను స్వాదినం చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. కేవలం కక్ష్య సాధింపు చర్యలతోనే శ్రీ కొదండ రామాలయాన్ని విలీనం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం కుట్ర పూరితంగానే దేవాదాయశాఖకు అప్పగించిందని, దీనిపై న్యాయ పోరాటం చేస్తామన్నారు.రాజకీయ కక్ష్య సాధింపులో భాగంగా భక్తుల మనోభావాలను దెబ్బతీయవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, జడ్పీ మాజీ ఉపాధ్యక్షురాలు లావణ్యరెడ్డి,పట్టణ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకిరెడ్డి కృష్ణారెడ్డి,న్యాయవాది జీవన్ రావు,మాజీ కౌన్సిలర్లు జయ రాజు,ఆర్కే శ్రీనివాస్, మాయ. మల్లేశం, విజయ లక్ష్మి, హవెలిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కిష్టయ్య, ఆంజనేయులు, శంకర్, తుమ్మ లక్ష్మీనారాయణ,శ్రీనివాస్,మోహన్, గట్టేష్, నగేష్, ఇస్మాయిల్, నరేందర్ రెడ్డి, కిష్టారెడ్డి,బీఆర్ఎస్ యువ నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయులుగా కలిసి.. ఉద్యోగులుగా ఎదిగి

- ఆత్మీయ బలగం పేరుతో వాట్సాప్ గ్రూప్
- ఎవరికి ఇబ్బంది వచ్చిన అందరూ వెళ్లారు
- ప్రొఫెసర్ మార్గదర్శకత్వంలో ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన స్నేహితులు
- నెలకోసారి ఆత్మీయ సమావేశాలు
- స్నేహితుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం

**ఆస్తుల కోసం అన్నదమ్ములనే హత్య చేస్తున్న కాలమిది. డబ్బు కోసం కన్న వాళ్ళని కడతేరుస్తున్న కఠినమైన మనుషులు ఉన్న తరుణమిది. ఆస్తుల కోసం ఆప్యాయతలు మరిచి తగువులాడుకుంటున్న మనుషులు ఉన్న సమాజం ఇది. కన్న వాళ్లను ఒకడు, తోబుట్టిన వాడిని మరొకడు, మూడు ముళ్ళు ఏడడుగుల బంధంతో ఒక్కటై కలకాలం జీవించాలనుకున్న భర్తను మరొకరు మంచినీళ్లు తాగినంత ఈజీగా హత్యలు చేస్తున్న పాశవిక సమాజం ఇది. ఇలాంటి తరుణములో వారిది ఒక్క ఊరు కాదు, ఒకే జిల్లా కూడా కాదు, కులం మతం అనే హద్దులే లేవు. వారంతా స్నేహితులుగా కలిశారు. ఆత్మీయులుగా ఎదిగారు. ఒకరికొకరు తోడు నీడగా నిలిచి ఇప్పుడు ఉద్యోగులుగా స్థిరపడ్డారు. కేవలం ఒక వాట్సాప్ గ్రూప్ ద్వారా ఒకరికొకరు అండగా నిలిచి, ఒకరు డీలపడ్డప్పుడల్లా మరొకరు ధైర్యం నూరిపోసుకొని ఒకరి లక్ష్యం నెరవేరే దాకా మరొకరు అండగా నిలబడి, నేనున్నా అంటూ ధైర్యం చెప్పి ఒక్కొక్కరు ఒక్కో రంగంలో స్థిరపడ్డారు. అలాంటి స్ఫూర్తి దాయకమైన మిత్రుల ఆత్మీయ బలగం గురించి స్నేహితుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం.**

దౌల్తాబాద్, (సిరి న్యూస్)



### గర్వంగా అనిపిస్తుంది :

సిద్దిపేట డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్నప్పుడు నా వద్ద చదువుకున్న విద్యార్థులు కొంతమంది ఆత్మీయుల బలగం పేరుతో వాట్సాప్ గ్రూప్ నిర్వహిస్తూ, అవసరమైనప్పుడు నా సలహాలు సూచనలు తీసుకుంటూ, వారిలో వారు సహాయ సహకారాలు అందించుకుంటూ ప్రభుత్వ ఉద్యోగాలలో కొంతమంది, ప్రైవేటు యాజమాన్యంలో మరికొంతమంది, లాయర్లుగా, సాఫ్ట్వేర్లుగా కేవలం ఈ గ్రూపు నుండి పొందిన ఇన్స్పిరేషన్తో తయారు కావడం చాలా గర్వంగా ఉంది. అలాంటి విద్యార్థులు నాకు దొరకడం చాలా సంతోషంగా అనిపిస్తుంది. మనిషిని మనిషి కలుసుకునే కనీస సమయం లేని ఉరుకుల పరుగుల జీవితంలో మనకంటూ కొంత సమయం కేటాయించుకోవడమే లక్ష్యంగా ప్రస్తుతం ప్రతినెలా రెండుసార్లు కలుసుకునే మేం ప్లాన్ చేసుకుంటున్నాం. వారి వారి వృత్తులలో ఎదుర్కొంటున్న ఒత్తిడీలు తగ్గించుకోవడానికి, సంతోషాన్ని పంచుకోవడానికి వేదికగా ఈ గ్రూపును మేము ఉపయోగించుకుంటున్నాం.

***– ప్రొఫెసర్ హుస్సేన్, మెదక్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్***

### సంతోషాల వేదిక :

ఎవరి పనులలో వారు ప్రతి రోజు బిజీ బిజీగా గడుపుతున్న, వారంలో ఒకరోజు మా కోసం మేము కేటాయించుకోవడానికి , ఒత్తిడి నుండి సేదా తీరడానికి ఈ గ్రూపును వేదికగా ఉపయోగించుకుంటున్నాం. కేవలం ఒక సోషల్ మీడియా గ్రూపు ద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకుని, మరి కొంతమందికి సహాయం అందించడానికి మా వంతు ప్రయత్నం చేస్తూ ముందుకు సాగుతున్నాం. మొత్తంగా సంతోషాల వేడుకకు కేరాఫ్ అడ్రస్ మా ఆత్మీయుల బలగం వాట్సాప్ గ్రూప్.

***– తిరుపతి రెడ్డి, కానిస్టేబుల్, రాజగోపాల్ పేట***



### నా విజయానికి వెన్నుముక :

2024లో గురుకుల ఉపాధ్యాయునిగా ఎంపికయ్యాను. అప్పటికే పెళ్లి అయ్యి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ బాధ్యతలు ఓవైపు, నిరుద్యోగం మరోవైపు బాధిస్తున్న ఉద్యోగ ప్రయత్నాల్లో మిత్రుల సహకారం మరువలేది. ఆత్మీయ బలగం గ్రూపు ద్వారా ఎంతో స్ఫూర్తి పొందాను. ఒక ఫన్నీ గ్రూపుగా మొదలుపెట్టినప్పటికీ ఒక లక్ష్యాన్ని చేరుకోవడానికి వేదికగా మారడం చాలా గొప్పగా అనిపిస్తుంది. ప్రొఫెసర్ హుస్సేన్ సార్ మార్గదర్శకత్వం, తిరుపతి రెడ్డి అన్న ప్రోత్సాహం, బాబన్న నరేష్ అన్నల సహకారం నా కల నెరవేర్చుకోవడానికి ఎంతగానో తోడ్పడింది. నా ఉద్యోగం సహకారం కావడానికి ఆత్మీయుల బలగం నాకు ఎల్లవేళలా తోడునీడగా నిలిచింది. ఇలాంటి మిత్రులను పొందడం నా అదృష్టంగా భావిస్తున్నాను.

**– చెన్న రాజు, కవి, ఉపాధ్యాయుడు**





### ఆత్మీయతల చిరునామా :

ఆత్మీయుల బలగం గ్రూపు ఆత్మీయతల చిరునామాగా కనిపిస్తుంది. ఎవరింట్లో ఈ చిన్న ఫంక్షన్ జరిగినా, ఎవరింట్లో ఈ ఆపద జరిగిన క్షణకాలంలో వాలిపోతాం. ప్రస్తుతం ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్న. వృత్తిలో ఎదురయ్యే ఒత్తిడి ఎదురుకోవడానికి ఔషధంలా ఆత్మీయుల బలగం నాకు అండగా నిలుస్తుంది.

***– భువనగిరి రాజు, గురుకుల ఉపాధ్యాయుడు***



### గ్రూప్ స్ఫూర్తితో గ్రూప్ వన్ రాశాను :

ఆత్మీయుల బలగం వాట్సాప్ గ్రూప్ ద్వారా ప్రొఫెసర్ హుస్సేన్ సార్ మార్గదర్శకత్వంలో గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్షలు రాయడం నా జీవితంలో మర్చిపోలేని మధుర జ్ఞాపకం. అప్పటిదాకా సాధారణ విద్యార్థిలా ఉన్న నేను గ్రూప్ వన్ దాకా వెళ్లడానికి ప్రధాన కారణం మా ఆత్మీయుల బలగం. వారందరికీ ఎప్పటికీ రుణపడి ఉంటాను.

***- రమాకాంత్, పోటీ పరీక్షల అభ్యర్థి***

### ఆత్మీయుల ఆప్యాయత మరువలేనిది :

ఆత్మీయ బలగం గ్రూపులో ఉన్నటువంటి సభ్యుల ఆప్యాయత మరువలేనిది. ఇలాంటి ఆపదలో ఇట్టే వాలిపోతారు. సంతోషంలో భాగమవుతారు. అలాంటి గ్రూపులో ఉండడం అదృష్టంగా భావిస్తున్న.

**-భరత్ తేజ, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్**

### నిత్య స్ఫూర్తి ఆత్మీయుల బలగం

మనసులో నెగిటివ్ ఆలోచనలు ఎప్పుడు వచ్చినా ఆత్మీయుల బలగం ఏదో ఒక రకంగా భరోసా కల్పిస్తోంది. గ్రూపులో సభ్యున్ని కావడం, ప్రొఫెసర్ హుస్సేన్ సార్ లాంటి వారి సహకారం దొరకడం చాలా సంతోషంగా అనిపిస్తుంది. ఇంత మంచి మిత్రబృందం సోషల్ మీడియా వేదికగా ఉండడం చాలా రుదైన విషయం.

**అనిల్ రెడ్డి, సాఫ్ట్వేర్ ఇంజనీర్**

### మానవత్వపు వేదిక:

గ్రూప్ సభ్యులలో ఎవరికి ఆపద వచ్చిందన్న మాకు మేము గా స్పందించి వారికి అండగా నిలుస్తాం. మానవత్వం వేదికగా ఆత్మీయుల బలగం నిలవడం సంతోషంగా ఉంది.

**-బోజు నరేష్ పంచాయతీ కార్యదర్శి**

### నిర్వహణ సామర్థ్యాన్ని పెంచుకున్న :

ఆత్మీయుల బలగం వాట్సాప్ గ్రూప్, ప్రొఫెసర్ హుస్సేన్ సార్ ద్వారా నిర్వహణ సామర్థ్యంలో చాలా మెలకువలు నేర్చుకున్నాను. ప్రస్తుతం డబ్బు కన్నా ఆరోగ్యం చాలా విలువైనది. ఆరోగ్యంగా ఉండడానికి ఆనందం మరింత అవసరం అవుతుంది. ఆ ఆనందం వెతుక్కోవడానికి ప్రతినెల రెండుసార్లు అయినా మేము కలుసుకుంటాం. 15 రోజులకు సరిపడా ఆత్మీయతను పంచుకుంటాం.

***– శ్యాగ బాబు, హాస్పటల్ నిర్వాహకుడు***



# పాకిస్థాన్‌కు ఏజెంట్లుగా యూపీఏ నాయకులు

- హిందుమతం మీద సిస్టమెటిగ్గా దాడి జరుగుతుంది
- గుడిసొమ్ము తింటే రాముడే శిక్షిస్తాడు
- కోదండ రామాలయాన్ని దేవాదాయ శాఖ పరిధిలోకి తెస్తే ఎందకైనా వెళ్తా
- రాముని జోలికొస్తే రఘు నందనుడు చూస్తూ ఊర్కోడు
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు



**మెదక్ కలెక్టరేట్ ఆగస్టు 2 (సిరి న్యూస్) :** జమ్మూ కాశ్మీర్ లో ఉగ్రవాదులు దాడి చేస్తే (కల్నాల్) సైనికులను తొమ్మిది సంవత్సరాలు జైల్లో పెట్టించారాని యూపిఏ నాయకులు పాకిస్తాన్ కు ఎజెంట్లుగా మారి మాట్లాడుతున్నారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు మండిపడ్డారు. శనివారం మెదక్ పట్టణంలోని కోదండ రామాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెదక్ రామాలయాన్ని దేవాదాయ ధర్మదాయ శాఖ పరిధిలోకి ఎలా తీసుకుంటారని ప్రశ్నిచారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్నప్పుడు 2008లో మెదక్ వేణుగోపాల స్వామి దేవాలయాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖలో విలీనం చేసి ఇప్పటివరకు ఆ దేవాలయానికి కనీస అభివృద్ధి, దీప దూప నైవేద్యాలకు నోచుకోలేదన్నారు. కనీసం దేవాలయాన్ని శుభ్రం చేసే దాఖలాలు లేవని అన్నారు. దేవాదాయ శాఖలో ఉన్న దేవాలయాలకు ధూప దీప నైవేద్యాలకు ఇవ్వాల్సిన డబ్బులు కూడా ఇవ్వడం లేదని తెలిపారు. దేవాలయానికి సంబంధించి కమిటీ సభ్యులు తప్పు చేస్తే వారిని శిక్షిద్దామని, ఒకరిద్దరు తప్పు చేస్తే దేవాలయానికి నష్టం చేయాలనీ చూస్తే ఊరుకోబోమనీ హెచ్చరించారు. తప్పు జరిగిందని తెలితే కూర్చుని మాట్లాడి సామరస్యంగా పరిష్కరించుకుందామని కానీ ఇలాంటి దుర్చర్లకు పాల్పడితే రాముని భక్తులు హిందూ బంధువులు బిజెపి కార్యకర్తలు వెనక్కు తగ్గబొమ్మన్నారు. కానీ ఆ శాఖ అధికారులు నోటీసులు కూడా ఇవ్వకుండా ఉదయం ఏడు గంటలకు దొంగలలాగ వచ్చి హుండీలకు కల్యాణ మండపానికి ఆఫీస్ రూములకు సీలు వేయటం ఏమిటని ప్రశ్నించారు. కోదండ రామాలయాన్ని ఎండోమెంట్ పరిధిలోకి తీసుకెళ్లాలని చూస్తే ఈ ప్రాంత ఎంపీ గా ఎంతవరకైనా వెళ్లడానికి బిజెపి కార్యకర్తలతో సిదంగా ఉన్నానని వెనుకడుగు వేయనని హెచ్చరించారు.తెలంగాణలో ధూప దీప నైవేద్యాలకు నోచుకోని ఎన్నో దేవాలయాలు ఉన్నాయని వాటిని అభివృద్ధిపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని వాటి గురించి ప్రభుత్వం ఆలోచించాలని అన్నారు. కానీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడవద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, నాయకులు బైండ్ల సత్యనారాయణ, నాయిని ప్రసాద్,ఎంఎల్ఎన్ రెడ్డి,గడ్డం కాశీనాథ్, సతీష్, రాజు, శివ, ఆలయ కమిటీ సభ్యులు బండ నరేందర్ నందిని శ్రీనివాస్ హిందూ బంధువులు బిజెపి నాయకులు విశ్వహిందూ పరిషత్ నాయకులు కార్యకర్తలు రాముని భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




# దంపింగ్ యార్డ్ కష్టాలు ఎన్ని రోజులు?

- 180 రోజులకు చేరిన రిలే నిరాహార దీక్షలు
- అంతంత మాత్రమే గ్రామంలో పండుగలు
- ఏ రోజు ఏ వార్త వినిపిస్తుందోనని భయం
- మా ఊరిపై ఎందుకు ఇంత కక్షసాధింపు
- మాపైన పగబట్టిన ప్రభుత్వం
- డంపింగ్ యార్డ్ రద్దు చేయకుంటే ఉద్యమం మరింత ఉధృతం

**గుమ్మడిదల, ఆగస్టు 2 (సిరి న్యూస్) :** మా నల్లవల్లి గ్రామస్తులకు ఈ డంపింగ్ యార్డ్ కష్టాలు ఎన్ని రోజులు పడాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నల్లవల్లి గ్రామ సమీపంలోని ప్యారా నగర్ వద్ద ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా చేపడుతున్న రిలే నిరాహార దీక్ష నేటికి 180 రోజుకు చేరుకుంది. గత 179 రోజుల నుండి డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా రిలే నిరాహార దీక్షలు గ్రామంలో చేపడుతున్నప్పటికీ ప్రభుత్వం నుండి గాని ప్రజా ప్రతినిధుల నుండి గాని అధికారుల నుండి గాని ఎలాంటి స్పష్టమైన హామీ రాలేదని రాను రాను ఈ ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని నల్లవల్లి గ్రామస్తులు రిలే దీక్ష వద్ద ఆరోపించారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల గ్రామంలో పచ్చని పంట పొలాలు పూర్తిగా నాశనం కావడంతో పాటు గ్రామంలో ఉండలేని పరిస్థితి ఏర్పడుతుందని ఈ ప్రాంతం నుండి మూడు గ్రామాలు తరలిపోయే పరిస్థితి వస్తుందని ఎన్నిసార్లు అధికారులకు విన్నపించుకున్న మా మాటను పట్టించుకోవడంలేదని గ్రామస్తులు తెలిపారు. మా గ్రామాలపై ప్రభుత్వానికి అధికారులకు ఎందుకింత కక్ష సాధింపు చర్య చేపడుతున్నారని వారు ఆరోపించారు. పచ్చని పంటలతో సాగు చేసుకునే మేము ఈ ప్రాంతంలో ఉండలేని పరిస్థితి ఏర్పడుతుందని మా గోడును 179 రోజులుగా వెళ్ళబోసుకుంటున్న మాపై కన్నెత్తి చూసిన పాపాన పోవడం లేదని తెలిపారు. ఈ రోజుల వ్యవధిలో రైతు చనిపోయిన సందర్భాలున్నా అయినా మా ప్రాంతాన్ని పాలించే ప్రజాప్రతినిధులు నుండి ఎలాంటి చలనం కలగడం లేదని మాపై ఎందుకు కక్ష సాధిస్తున్నారని వారు వారు ఆరోపించారు. ఈ డంపింగ్ యార్డ్ ఏర్పాటు ఇలాగనే కొనసాగితే ఆందోళన పెద్ద ఎత్తున చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రతినిత్యం పనులు వదులుకొని డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తున్నామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మరియు అధికారులు స్పందించి ప్యారానగర్ డంపింగ్ యార్డ్ రద్దు చేస్తున్నట్టు ప్రకటించాలని కోరుకున్నారు. లేదంటే ముందు ముందు జరగబోయే పరిణామలకు ప్రభుత్వం మరియు అధికారులే బాధ్యత వహించాలని జేఏసీ నాయకులు తెలిపారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి






**సంగారెడ్డి ప్రతినిధి, ఆగష్టు 2 (సిరి న్యూస్):** జనహిత పాదయాత్ర లో భాగంగా అందోల్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలతో సంగుపేట లక్ష్మి గార్డెన్స్ సమావేశమైన ఏఐసిసి తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహా, అందోల్ నియోజకవర్గం లోని ముఖ్యనాయకుల అభిప్రాయాలను అడిగి తెలుకున్నారు. కార్యకర్తలకు అండగా ఉంటామని మంత్రి దామోదర్ రాజనర్సింహా భరోసా కల్పించారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిపొందిన లబ్ధిదారుల వివరాలు కార్యకర్తల దగ్గర ఉండాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి ,సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలుకు కేంద్ర ప్రభుత్వం పై వత్తిడి చేస్తున్నామని, రైతు రుణ మాఫీ , రైతు భరోసా , గృహాజ్యోతి , గ్యాస్ సబ్సిడీ , ఇందిరమ్మ ఇండ్లు , మహిళలకు వడ్డీ లేని రుణాలు , సిఎంఆర్ఎఫ్, ఎల్ఓసి ల ద్వారా లబ్ధిపొందిన వారి వివరాలు ఇందిరమ్మ కమిటీ, గ్రామా కమిటీ లు నిరంతరం లబ్దిదారులతో సంబంధాలు పెంచుకోవాలన్నారు. ఎస్సి వర్గీకరణ ను సాధించాం. ఎస్సి వర్గీకరణ ఫలితాలు ప్రజలకు అందుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు సమన్వయము చేసుకోని మంచి ఫలితాలు సాధించాల ని దిశానిర్దేశం చేసారు. ఈ కార్యక్రమం లో ఎంపి సురేష్ షెట్కార్, ఎమ్మెల్యే డా.సంజీవ రెడ్డి, మాజీ మంత్రి చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి , కాటా శ్రీనివాస్ గౌడ్, త్రిష రాజనర్సింహా, చైర్మన్ గిరిధర్ రెడ్డి, ఉజ్వల్ రెడ్డి, ఆవుల రాజి రెడ్డి, గ్రంధాలయ సంస్థ చైర్మన్ లు అంజయ్య, సుహాసిని రెడ్డి, పిసిసి ఉపాధ్యక్షులు సంగమేశ్వర్, సురేందర్ గౌడ్ పాల్గొన్నారు.

## నారాయణఖేడ్ కు కాంగ్రెస్ కంచుకోట

- జానహిత పాదయాత్రలో ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్ ఆగస్టు 2 (సిరి న్యూస్) :** అందోల్ నియోజకవర్గం లో ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, నేతృత్వంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ ఆధ్వర్యంలో నిర్వహించిన జనహిత పాదయాత్ర ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షట్కేర్, జగ్గా రెడ్డి మాజీ శాసనసభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు నారాయణఖేడ్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని అనేకసార్లు కాంగ్రెస్ పార్టీ నారాయణఖేడ్ నియోజకవర్గం లో విజయం సాధించిందని ఎమ్మెల్యే అన్నారు. ఆర్టికల్ 371 జె ద్వారా కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలకు ఎక్కువ నిదులు ఉద్యోగ పొందుతూన్నారని ఆర్టికల్ 371జే లో నారాయణఖేడ్ నియోజకవర్గన్ని కూడా చేర్చాలని ఎమ్మెల్యే సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని పది సంవత్సరాలు పార్టీ కోసం ఎంతో కష్టపడి కాంగ్రెస్ పార్టీని అధికారం లోకి తీసుకురావడానికి మమ్మల్ని గెలిపించిన కార్యకర్తల కోసం ఇప్పుడు మేం అందరం కష్ట పడి పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించుకుంటామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం గిరిధార్ రెడ్డి సెట్విన్ చైర్మన్,శ్రీమతి త్రిష రాజానర్సింహ, పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కట శ్రీనివాస్ గౌడ్, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజి రెడ్డి,అంజయ్య జిల్లా గ్రంధాలయ ఛైర్మెన్, నారాయణఖేడ్ నియోజకవర్గం ముఖ్య నాయకులు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






# రైతు సంక్షేమానికి ఎన్నో పథకాలు

- రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి రైతులకు బీమా సౌకర్యం కల్పించాలి

**నార్సింగి, ఆగస్టు 2 (సిరి న్యూస్) :** ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ఉత్తర్ ప్రదేశ్ లోని వారణాసి లో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం 20 వ విడత నిధులు విడుదల చేశారు. ఈ కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని మండల కేంద్రం లోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన ప్రత్యేక తెర పై మండల వ్యవసాయ శాఖ అధికారినులు, బీజేపీ నాయకులు, రైతులు వీక్షించారు. అనంతరం బీజేపీ మండల, పట్టణ, జిల్లా నాయకులు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ 9.7 కోట్ల రైతులకు లబ్ది చేకూరేలా 20,500 కోట్ల ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధులు రైతుల ఖాతాలలో జమ చేశారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 2019 లో ప్రారంభించిన ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు రూ 3.69 లక్షల కోట్లు రైతుల ఖాతాలలో 19 విడతలలో జమ చేసి నేటికీ విజయవంతంగా అమలు చేస్తుండడం తో లక్షలాది రైతులకు ఆర్థిక బలాన్ని అందించడంలో ప్రధాన పాత్ర పోషిస్తుందని అన్నారు. రైతులను రాజును చేయడానికి 2014 కన్నా ముందు ఉన్న కనీస మద్దతు ధర ను అన్ని రకాల పంటలకు దాదాపు రెట్టింపు చేశారని, రాష్ట్రం లోని రామగుండం లో 10 వేల కోట్లతో ఎరువుల పరిశ్రమ ఏర్పాటు చేసిన ఘనత ప్రధాని మోదీ దేనని కొనియాడారు. కొన్ని వేల కోట్ల తో రైతులకు రాయితీ పై ఎరువులను కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రం లో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనా పథకానికి రైతుల పక్షం లో చెల్లించాల్సిన డబ్బులను చెల్లించ లేదని, బీమా పథకం నిధులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించి రైతులకు బీమా సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. రైతుల శ్రేయస్సు కొరకు ఎన్నో పథకాలు అమలు పరుస్తున్న ప్రధాని మోదీ కి రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. రైతులు ప్రధాని మోదీ రైతు సంక్షేమం కోసం అమలు పరుస్తున్న పథకాలను గుర్తించి మోదీ కు సంపూర్ణ మద్దతు తెలుపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారిని విజృంభణ, దివ్య, బీజేపీ కిసాన్ సంఘ్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగా రెడ్డి, పార్టీ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు సత్య పాల్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు శిర్న చంద్ర శేఖర్, పట్టణ అధ్యక్షుడు నరసింహులు, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, నాయకులు నరేష్, బాల్ రెడ్డి, గురు, రైతులు పాల్గొన్నారు.

# సిరి న్యూస్ కు స్పందన

- ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన అంగన్‌వాడీ పిల్లల తల్లిదండ్రులు




**శివంపేట్ ఆగస్టు 2 ( సిరి న్యూస్):** శివంపేట మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్ లో పరిసర ప్రాంతాలు పరిశుభ్రత లేదు అని శనివారం వచ్చిన సిరి న్యూస్ కు స్పందించి. శివంపేట గ్రామపంచాయతీ కార్యదర్శి రమాదేవి అంగన్వాడి పరిసర ప్రాంతాలను పారిశుద్ధ్య కార్మికులచే పరిశుభ్రంగా చేయించారు. ఈ సందర్భంగా అంగన్వాడి పిల్లల తల్లిదండ్రులు సిరిన్యూస్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మహా అన్నదాన కార్యక్రమం



**శివంపేట్ ఆగస్టు 2 ( సిరి న్యూస్):** శివంపేట మండల కేంద్రంలోని శ్రీ సహకార ఆంజనేయస్వామి దేవాలయం వద్ద శ్రావణమాసం పురస్కరించుకొని శివంపేట గ్రామానికి చెందిన కీర్తిశేషులు కొడకంచి సత్య గౌడ్ గారి కుమారులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్, రవీందర్ గౌడ్ నరసింహులు గౌడ్ , గత ఐదు సంవత్సరాల మాదిరిగానే ఈసారి కూడా శ్రావణమాసంలో ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ రోజుల్లో ఇటువంటి కార్యక్రమాలు చేయాలని ఆలోచన చాలా తక్కువ మందికి ఉంటుంది. కొడకంచి శ్రీనివాస్ గౌడ్ సోదరులు కలసి అన్నదానం చేయడం చాలా సంతోషించదగిన విషయం. వీరిని ఆంజనేయస్వామి భక్తులు అభినందిస్తూ వీరికి ఎల్లప్పుడూ సహకార ఆంజనేయస్వామి ఆశీర్వాదం ఉంటుందని ఆలయ ఫౌండర్ చైర్మన్ ఆంజనేయులు శర్మ అన్నారు. పూజారి దత్తు శర్మ, శివ ప్రసాద్ గౌడ్, సాయి మణికంఠ గౌడ్, ప్రదీప్ గౌడ్, బుర్ర సాయి కిరణ్ గౌడ్ , కొడకంచి అశోక్ గౌడ్ , కొంతన్ పల్లి అరుణ్ గౌడ్ , మరియు సహకార ఆంజనేయ స్వామి భక్తులు తదితరులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎస్సీ విద్యార్థులకు దరఖాస్తుల ఆహ్వానం

- 31లోపు వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలి
- షెడ్యూల్డు కులాల అభివృద్ధి సంక్షేమ అధికారి విజయలక్ష్మి



**మెదక్ కలెక్టరేట్ ఆగష్టు 2 (సిరి న్యూస్):** మెదక్ జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల (SC) విధ్యార్థులు, విదేశీ విశ్వవిద్యాలయాల్లో పోస్టు గ్రాడ్యు యేషన్ కోర్సుల్లో చదువాలనుకుంటున్న ఎస్సీ విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి సంక్షేమ అధికారి జి. విజయలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకంపై షెడ్యూలు కులాల అభివృద్ధి అధికారి విజయలక్ష్మి మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సరానికి తెలంగాణ ప్రభుత్వం విదేశీ విద్యాలయాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా నిర్వహిస్తున్న అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం ఒక వరం లాంటిదని అన్నారు. ఈ పథకం ద్వారా షెడ్యూల్డు కులాలకు చెందిన విద్యార్థులకు రూ. 20 లక్షలు స్కాలర్షిప్లు అందించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. ఆగస్టు 31వ తేదీ లోపు వెబ్సైట్లో విద్యార్థులు దరఖాస్తు చేసు కోవాలని సూచించారు. ఎంపికైన విద్యార్థులకు రూ.20 లక్షలతో పాటు, వీసా, టికెట్ ఫేర్ ను కూడా మంజూరు చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# అధ్వాన స్థితిలో అల్లాదుర్గం రహదారి

- బీజేపీ మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి





**అల్లాదుర్గం. ఆగస్టు 2 (సిరి న్యూస్) :** అల్లాదుర్గం గ్రామంలోకి వెళ్లే రహదారి అద్వాన స్థితిలో ఉన్న పాలకులకు పట్టింపు లేదని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి అన్నారు. అల్లాదుర్గం పట్టణ రోడ్డు దుస్థితిపై శనివారం తాసిల్దార్ మల్లయ్య కు బిజెపి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు గడుస్తున్న అల్లాదుర్గం మండలం అభివృద్ధి శూన్యమని, అల్లాదుర్గం మెట్టుగడ్డ నుండి బస్టాండ్ వరకు రోడ్డు అద్వాన స్థితిలో ఉన్న ఈ నాయకులకు పట్టడం లేదని ఆరోపించారు. నిత్యం వందలాది వాహనదారులు రోడ్డుపై ప్రయాణిస్తుంటారని పెద్ద పెద్ద గుంతలతో ఈ రోడ్డు నరకయాతనతో ప్రయాణం ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. హైవేలపై ఫోటోలు కోసం పాదయాత్రలు చేయడం కాదని సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు కృష్ణ, కాల రాములు, సదానందం మహేష్ శివ ,గణపతి తదితరులు పాల్గొన్నారు.

# కిసాన్ సమ్మాన్ కేంద్రం నిధులు విడుదల



**అల్లాదుర్గం.. ఆగస్టు 2 (సిరి న్యూస్) :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉత్తర ప్రదేశ్ వారణాసిలో కిసాన్ సమ్మన్ నిధి పథకం 20వ విడత విడుదల కార్యక్రమాన్ని శనివారం ఆయా గ్రామాల రైతులు వీక్షించారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని రైతు వేదికలో టెలివిజన్ ప్రత్యక్ష కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి రాజేష్ ఆధ్వర్యంలో రైతులు పాల్గొన్నారు. వ్యాప్తంగా 9.7 కోట్ల రైతుల సంక్షేమం కోసం 20,500 కోట్లు నేరుగా రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని ఏవో రాజేష్ తెలిపారు. ఈ పథకం ద్వారా లక్షలాది మంది రైతులకు ఆర్థిక బలాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నవీన్, పి ఎ సి ఎస్ ,,సి. ఈ .ఓ .శివ గౌడ్ రైతు సంఘం ఉత్పత్తిదారుల సంఘం సభ్యులు, ఆయాగ్రాముల రైతులు పాల్గొన్నారు.





## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

# శరవేగంగా పూర్తయ్యేలా చర్యలు

- పూర్వ ప్రాథమిక విద్యా కార్య క్రమాలను నిర్వహించాలి
- జిల్లాలో అంగన్వాడీలు, ప్రాథమిక పాఠశాలలు బలోపేతం చేసే దిశగా కృషి
- గ్రామంలో పరిసరాల పరిశుభ్రత ఫ్రైడే
- డ్రై డే పటిష్టంగా అమలు చేయాలి
- రామాయంపేటలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**రామయంపేట ఆగస్టు 2 (సిరి న్యూస్):** రామాయంపేట మండలం దంతిపల్లి గ్రామం లో అంగన్వాడి ప్రాథమిక పాఠశాల ఇందిరమ్మ ఇండ్లు మరియు పరిసరాల పరిశుభ్రతపై పలు సూచనలు చేసిన కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు శరవేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవడంతోపాటు అంగన్వాడి కేంద్రాలు ప్రాథమిక పాఠశాల బలోపేతానికి కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శనివారం రామాయణపేట మండలంలో సుడిగాలి పర్యటన చేసిన కలెక్టర్ ముందుగా దంతిపల్లి గ్రామంలో ,అంగన్వాడీ సెంటర్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆటపాటల ద్వారా అందుతున్న విద్యా బోధనలను అంగన్వాడీ టీచర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, గ్రామాలలో పరిసరాల పరిశుభ్రత ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమంపై అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రాథమిక పాఠశాలను.. ఆ తర్వాత అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి.. చిన్నారులతో కలెక్టర్ కాసేపు ముచ్చటించారు . చిన్నారులను అంగన్వాడి కేంద్రాలకు పంపేందుకు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. పిల్లలకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందిస్తూ, ఆటపాటల ద్వారా పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాలను నిర్వహించాలని అంగన్వాడి టీచర్ను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి... లబ్ధిదారులు అందరూ ఇంటి నిర్మాణం చేపట్టేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని సూచించారు.

**ఇసుక, మొరం ఎక్కడి నుండి తీసుకొస్తున్నారు.. ఏమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని లబ్ధిదారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు .**

మేస్త్రిలతో పంచాయతీ సెక్రటరీలు సమావేశాన్ని ఏర్పరచుకొని త్వరగా నిర్మాణాల ప్రక్రియ జరిగేలా చూడాలన్నారు. దశలవారీగా పూర్తి అవుతున్న నిర్మాణాలకు సంబంధించిన ఫోటోలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని... లబ్ధిదారులకు త్వరగా నగదు జమ అయ్యేలా చూడాలన్నారు గ్రామాలలో ఫ్రైడే డ్రై డే పటిష్టంగా అమలు కావాలని కలెక్టర్ పలు సూచనలు చేస్తూ ప్రజలు వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలన్నారు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటూ దోమలు పుట్టకుండా కుట్టకుండా చూసుకోవాలన్నారు. సీజన ల్ వ్యాధులపై అప్రమత్త త అవసరం అని చెప్పారు.సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయాల వద్ద అన్నదానం

- ఆలయాల్లో ప్రత్యేక పూజలు



**కౌడిపల్లి ఆగస్టు 2 (సిరి న్యూస్) :** మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని బాలవిర హనుమాన్ ఆలయం వద్ద శనివారం పురస్కరించుకుని ఆలయ పూజారి మెట్టు రాములు శర్మ ఉదయం పంచామృత అభిషేకం, చందనలంకరణ తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాలను అందించారు. ముల్క శ్రీనివాస్ రావు ,సృజన, దంపతుల కూతురు ఆమోఘ వర్షిణి , పుట్టినరోజును పురస్కరించుకొని ఆమోఘ వర్షిణి పేరున భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండల పరిధి కంచనపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పట్లోరి ఫౌండేషన్ బాలకిషన్ రావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొట్టాల గ్రామ హనుమాన్ ఆలయం వద్ద అంబురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మెట్టు రాములు శర్మ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు, దాతలకు ఆశీర్వచనాలు అందజేసి భగవత్ కార్యక్రమాల్లో అందరు భాగస్వాములు కావాలన్నారు. భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు .

## మానవత్వం చాటుకున్న

# చేగుంట మాజీ ఎంపీపీ

- బాధిత కుటుంబానికి రూ. లక్ష ఆర్థిక సాయం



**చేగుంట ఆగస్టు 2 (సిరి న్యూస్) :** చేగుంట మండల పట్టణనికి చెందిన బాసం రాజు మరణించిన విషయం తెలుసుకొని, మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ కుటుంబ సభ్యులు వారి కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు 1,00,000/-లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేశారు, ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ పట్టణ కేంద్రంలో ఉంటున్న ప్రజలకు సేవ చేయడం లక్ష్యంతో పని చేస్తున్నానని, పట్టణ కేంద్రంలో ఉంటున్న ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చిన, వారికి సేవ చేయడానికి నేను ముందుంటానని, నా ఇంటి తలుపులు వారికి ఎల్లవేళలా తెరిచే ఉంటాయని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో రవి,నాగరాజు,కృష్ణ మూర్తి,వేణు,శ్రీను, జనార్ధన్ గౌడ్, సిద్దిరములు,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సెంటర్‌లో

# తల్లిపాల వారోత్సవాలు

- ఐసీడీసీ సూపర్‌వైజర్ అంజమ్మ




**చిన ్నశ ంక ర ంపేట ఆగష్టు 2 (సిరి న్యూస్) :** మండల కేంద్రంలోని రుద్రారం గ్రామంలో అంగన్వాడి సెంటర్ లోశనివారం గర్భిణీ స్త్రీలకు బాలింతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిసి సూపర్వైజర్ అంజమ్మ పాల్గొని ఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఇవ్వాలని మొర్రుపాలలో అనేక రకాల పోషకాలు ఉంటాయని పిల్లల ఎదుగుదల, ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలు పుట్టబోయే పిల్లలుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనేక అంశాలపై అవగాహన కల్పించారు ఆరు నెలల నిండిన చిన్నారికి అన్నప్రాసన చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంచాల లక్ష్మణ్, ఉపసర్పంచ్ ప్రసాద్, వార్డు సభ్యులు చాకలి నరేష్, కర్రి రాజు, అంగన్వాడి టీచర్ రూపా రాణి, ఏఎన్ఎం రాజ్యలక్ష్మి, ఆశా వర్కర్ కవిత అంగన్వాడి ఆయా గర్భిణీ స్త్రీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ ఆర్థికసాయం అందజేత




**చేగుంట ఆగస్టు 2 (సిరి న్యూస్) :** చేగుంట పట్టణానికి చెందిన దాసరి రాములు వాళ్ళ అమ్మ మరణించిన విషయం తెలుసుకొని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యం, 2500 రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన చేగుంట మండల సర్పంచుల పోరం అధ్యక్షులు మంచి కట్ల శ్రీనివాస్, ఈ కార్యక్రమం లో కటికే రాజేష్, సోమ వెంకటేష్, ఎరుకల లక్ష్మణ్, జనరల్ సింగ్,తదితరులు

# పారిశుద్ధ్య పనులు చేయమని ఆదేశాలిస్తున్నారు..!






- నిధులు ఎవరిస్తారు..?
- మీరు జిల్లా కలెక్టర్ ను అడగండి అంటూ...
- టేక్మాల్ ఇన్‌చార్జి ఎంపీడీవో నిర్లక్ష్య సమాధానం..?

**టేక్మాల్ ఆగస్టు 2 (సిరి న్యూస్):** మండల కార్యాలయాల్లో నెలకొన్న అపరిశుభ్రతపై టేక్మాల్ ఇంచార్జ్ ఎంపీడీవో రియాజ్ ద్దీన్ ను సిరి ప్రతినిధి ఫోన్లో వివరణ కోరగా,జిల్లా కలెక్టర్ ఆదేశాలిస్తున్నారు కానీ దానికి సంబంధించిన నిధులను సమకూర్చడం లేదు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ ని అడగండి అంటూ సమస్యను దాట వేసే ప్రయత్నం చేశారు. టేక్మాల్ మండలంలో పలు గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేయక అస్తవ్యస్తంగా ఉన్నాయని ఆయన దృష్టికి తీసుకెళ్లగా వినతి పత్రాలు రాసియ్యండి చూస్తాం అంటూ ఆయన నిర్లక్ష్యంగా మాట్లాడడం గమనార్హం..? వార్తలు రాస్తే మేమేం చేయాలి నిధులే లేనప్పుడు పనులు ఎలా చేయాలి అంటూ అసహనం వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య కార్యక్రమాలపై వివరణ ఎందుకు ఫోన్ చేసావని చెప్పడంతో వివరణ ఇవ్వాలని అడగగా రెండు రోజుల తర్వాత పనులు చేస్తామంటూ అంటూ వివరణ ఇచ్చారు.

# అధిక సాంద్రత పద్ధతిలో అధిక దిగుబడి

- మండల వ్యవసాయ అధికారి రాజేష్



**అల్లాదుర్గం. ఆగస్టు 2 (సిరి న్యూస్) :** అధిక సాంద్రత పద్ధతులో సాగు చేయడం వల్ల అధిక దిగుబడి వస్తుందని మండల వ్యవసాయ అధికారి రాజేష్ తెలిపారు. మండలంలోని చేవెళ్ల గ్రామంలో పత్తి చేను పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాధారణ పద్ధతి కంటే అధిక సాంద్రత పద్ధతితో ఎక్కువ దిగుబడి వస్తుందని సూచించారు. రైతులు పంట చేనులో ఎకరాకు 12 పసుపు రంగు జిగురు అట్టలను ఉంచడం ద్వారా రసం పీల్చే పురుగులు జిగురు అట్టలపై అతుక్కొని నశిస్తాయని తెలిపారు. రైతులు ఈ పద్ధతి వల్ల అధిక పత్తి దిగుబడి వస్తుందని దీనిని పాటించాలని కోరారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు నవీన్ , రాజు రైతులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి గ్యాస్ సిలిండర్ అందజేత

- తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా




**శివంపేట్ ఆగష్టు 2 (సిరి న్యూస్) :** శివంపేట మండల కేంద్రంలోని దళిత నిరుపేద కుటుంబానికి చెందినపెద్ద కోళ్ల మైసమ్మ గ్యాస్ పొయ్యి లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని స్థానికులు ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త దృష్టికి తీసుకువెళ్లారు. స్థానికుల కోరిక మేరకు సొంత నిధుల నుండి గ్యాస్ సిలిండర్ , స్టవ్ ఫోయ్ ఆ కుటుంబానికి తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అందజేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ ఉప సర్పంచ్ పద్మ వెంకటేష్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ముద్దగాళ్ల లక్ష్మీ నరసయ్య ,తాజా మాజీ వార్డ్ సభ్యులు బాసంపల్లి పోచ గౌడ్ ,కొవ్వూరి వెంకటేష్, వంజరి కొండల్ ,పంబాల సంతోష్, కుంట రాజు ,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బాసంపల్లి రామా గౌడ్, కమలయ్యగారి మల్లేష్ ,ముయ్యడి అంజయ్య ఎర్రబోయిన బలరాం, దొడ్ల అశోక్ ,దర్జా కొండల్ ,సాకలి మల్లయ్య ,కొత్తపేట శ్రీనివాస్ గౌడ్ , కమలయ్య గారి అర్జున్ బొడ్డు సురేష్ ,ముయడ్డి యాదగిరి, కుంటలింగం ,ఎర్ర పోచయ్య, చింతకింది పోచయ్య, పెద్దకొల్ల ప్రవీణ్ ,విక్రమ్ ప్రశాంత్ రాజు, కృష్ణ, కుమార్ ,నవీన ,కర్రే రాజు, మరియు పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపడుచు వివాహానికి పుస్తె మెట్టెలు బహుకరణ

- తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా




**శివంపేట్ ఆగష్టు 2 (సిరి న్యూస్):** శివంపేట్ మండల కేంద్రంలోని చండి గ్రామానికి చెందిన మియ్యడి నర్సిములు కూతురు మానస వివాహానికి ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త సొంత నిధుల నుండి పుస్తె మట్టెలు ఆ కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో శివంపేట తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ ,చండి గ్రామ కమిటీ అధ్యక్షుడు ముత్యం రెడ్డి, రామస్వామి గౌడ్, సురేష్,శివంపేట వార్డ్ సభ్యులు కొవ్వూరి వెంకటేష్ ,వంజరి కొండల్, బసంపల్లి పోచ గౌడ్, పంబల సంతోష్, బిఆర్ఎస్ నాయకులు బసంపల్లి రామా గౌడ్, కమలయగారి మల్లేష్, ముయ్యడి అంజయ్య, ఉదండాపురం యాదయ్య గౌడ్ ,పంబాల భూమేష్, బసంపల్లి సుదర్శన్ గౌడ్ కొత్తపేట శ్రీనివాస్ గౌడ్, బొడ్డు సురేష్ పంబాల సతీష్ పైనం సందీప్ ,పెద్దగోని ధను గౌడ్ చిన్న గొట్టిముక్కల పాపయ్య, మరియు పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

# ఘనంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

**చేగుంట ఆగస్ట్ 2 (సిరి న్యూస్) :** లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట, ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షుడు లయన్ శంభుని శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు . వేడుకలకు ముఖ్యఅతిథిగా రీజియన్ చైర్ పర్సన్(ఆర్.సి) లయన్ సంజయ్ గుప్తా, రీజియన్ కోఆర్డినేటర్ లయన్ నేతి శ్రీనివాస్. జోన్ చైర్ పర్సన్లు లయన్ ఆకుల సుఖేందర్, లయన్ మల్లేశ్ గౌడ్, డి. సి /పాస్ట్ ఆర్,సి లయన్ జి. రాధ కృష్ణ పాల్గొన్నారు. R.C సంజయ్ గుప్తా మాట్లాడుతూ చేగుంట క్లబ్ అధ్యక్షుడు లయన్ శంభుని శ్రీనివాస్, జన్మదిన వేడుకలకు హాజరైనందుకు ఎంతో సంతోషంగా ఉందని, శ్రీనివాస్ మంచితనం, సేవా దృక్పథం,చలాకీ తనం నాకెంతో నచ్చుతుందని, రాబోయే కాలంలో లైన్స్ క్లబ్ లో ఇంకెన్నో బాధ్యతలు తీసుకోవాలని కోరారు. అలాగే ఇలాంటి వేడుకలు నిర్వహించడం వల్ల ప్రతి సభ్యునిలో స్నేహం పెరిగి మంచి ఆలోచనతో కూడుకున్న చక్కని వాతావరణం పెంపొందుతుంది అన్నారు. క్లబ్ సెక్రెటరీ పు ల బోయిన నాగరాజు, క్లబ్ డి ఎస్ ద్యావ లింగమూర్తి, క్లబ్ డిసి సిహెచ్ నర్సిం లు, ఫాస్ట్ ప్రెసిడెంట్లు వీరబ్రహ్మం, మంచికట్ల శ్రీని వాస్, స్వర్ణం సిద్దిరాములు, పాల రాం రెడ్డి, గార్దాస్ మనోహర్ రావు, తుమ్మ శ్రీని వా స్, సభ్యులు రాంచంద్రం, సతీష, సంజీవ్, రమే ష్, రాజు, నర్సింహా రెడ్డి సురేష్ పాల్గొన్నారు.



# అదుపుతప్పి ఆటో బోల్తా




**వెల్దుర్తి ఆగస్టు 2 ( సిరి న్యూస్) :** అదుపుతప్పి ఆటో బోల్తా కొట్టిన ఘటన వెల్దుర్తి మండలం నెల్లూరు గంగమ్మ దేవాలయ సమీపంలో చోటు చేసుకుంది. తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు.. వివరాలు ఇలా ఉన్నాయి. వెల్దుర్తిలో జరుగుతున్న అంగడికి వివిధ గ్రామాల వారు చేరుకొని వస్తువులను సేకరించి తిరిగి ప్రయాణమై వస్తుండగా వెల్దుర్తి నెల్లూరు మార్గమధ్యలో రోడ్డుపైన గుంతను గమనించక పోవడంతో అదుపు తప్పి ఆటో బోల్తా కొట్టింది. ఆటోలో ప్రయాణిస్తున్న కొంతమంది ప్రయాణికులకు గాయాలు కాగా హుటా హుటిన క్షత గాత్రులను తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఇందులో నాగమణి అనే మహిళ కాలుకు తీవ్ర గాయం కాగా దుర్గయ్య, మహేష్ తలకు గాయాలయ్యాయి, వీరిని హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించడం జరిగింది. ఇంకొక ఇద్దరికీ అతి స్వల్ప గాయాలు కాగా చికిత్స అందిస్తున్న తూప్రాన్ ప్రభుత్వ ఆస్పత్రి. వైద్యులు. వెల్దుర్తి పోలీసులు దర్యాప్తు చేపట్టి కేసు నమోదు చేసుకోవడం జరిగింది.

# వ్యాక్సిన్ పై అవగాహన ఉండాలి





- వైద్యాధికారులు ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలి
- మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలి
- రైతులకు యూరియా కొరత సృష్టించొద్దు
- కొమరవెల్లి మండలంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక పర్యటన

**సిద్దిపేట రూరల్,ఆగస్టు 2 (సిరి న్యూస్) :** పశువులకు అందించే వ్యాక్సిన్ పై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. కొమురవెల్లి మండల కేంద్ర వ్యక్తి పరశురాములుకు సంబంధించిన గొర్రెలకు బ్లూ టాంగ్ వాక్సిన్ టీకాలు అందించే ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మండలంలో ఎన్ని గొర్రెలు, మేకలు ఉన్నాయి, వ్యాక్సిన్ అందుబాటులో ఉందా అని అడగగా ఇప్పటి వరకు రెండు వేల గొర్రెలకు టీకాలు అందించామని పశువుల డాక్టర్లు మనోహర్, నితిన్ కుమార్ లు తెలిపారు. మీ పశువైద్యశాల పరిధిలో ఎన్ని పశువులు ఉన్నాయో డాటా మొత్తం మీ దగ్గర ఉండాలని, పశువుల కాపరికి వ్యాక్సిన్ ఉపయోగాలు అది వేయకుండా వచ్చే అనర్థాల గురించి క్లుప్తంగా వివరించాలని, అలాగే పలు రకాల వ్యాధులు వస్తే పశువుల ప్రవర్తనను గుర్తించే ప్రక్రియను గూర్చి వారికి తెలియజేయాలని డాక్టర్లకు సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. మెడికల్ ఆఫీసర్ లీవ్ లో ఉన్నట్లు స్టాఫ్ నర్సు తెలపగా డిఎంఅండ్ఎచ్ఓ కి ఫోన్ ద్వారా లీవ్ శాంక్షన్ చేశారని ఆరా తీశారు. అటెండెన్స్, ఓపి రిజిస్టర్ వెరిఫై చేసి అనుమతి లేనిదే సెలవు మంజూరు చేయవద్దని డిఎం అండ్ హెచ్ఓ నీ ఫోన్ ద్వారా ఆదేశించారు. అలాగే సంతకం పెట్టి ఇతరత్రా గ్రామాల్లో విధుల్లో వెళ్ళిన వారి గూర్చి ఆయా గ్రామాల పంచాయతీ అధికారులతో మాట్లాడి నిజనిర్ధారణ చేశారు. ఓపి రిజిస్టర్ లో డాక్టర్ ఓపి మ్యాచ్ కావట్లేదని అసహనం చేస్తూ రిజిస్టర్ లో కంప్లైంట్ రాసారు. పిఎచ్ సి కి వచ్చే రోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి



మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. డాక్టర్ నుండి అటెండెన్స్ వరకు విధుకు సక్రమంగా నిర్వహించాలని లేని పెడల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన ప్రక్రియలు జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించి మెనూ ప్రకారం కాకుండా వంకాయ కూర, పచ్చిపులుసు పెడుతున్నందుకు వంట సిబ్బందిపై అగ్రహం వ్యక్తం చేశారు. పచ్చి పులుసు పెట్టి పిల్లల అనారోగ్యనికి కారకులు అవుతారని,మెనూ ప్రకారం తప్పనిసరిగా వండాలని కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. పప్పు, పప్పుచారు చేశారు కానీ,పప్పు ఉడకకుండా సరిగ్గా వండలేదని వంట సిబ్బందిపై అగ్రహం వ్యక్తం చేశారు. అటెంటెన్స్ రిజిస్టర్, మధ్యాహ్న భోజన రిజిస్టర్ వెరిఫై చేసి రోజు వారిగా పిల్లల హాజరు బట్టి కొలత ప్రకారం అన్ని సరుకులు అందజేయాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. ప్రభుత్వ నిరుపేద విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించడం కోసం మధ్యాహ్న భోజనం లో మెనూ ను పగడ్బందిగా ఇంప్లిమెంటేషన్ చేస్తుందని మెనూ ప్రకారమే వంట చేసే విధంగా రోజు మానిటర్ చెయ్యాలని ఆయా ప్రిన్సిపల్ లను ఆదేశించారు. మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మండల కేంద్రంలో 41 ఇండ్లకు సాంక్షన్ కి 38 గ్రౌండింగ్ అయ్యాయని ఎంపీడీవో తెలిపారు. లింగంపల్లి బాల్ నర్స్, లింగం పల్లి కృష్ణ వేణి,వద్దూరి బుచ్చవ్వ, ఇంటి నిర్మాణలను పరిశీలిస్తూ నిర్ణిత ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పూర్తి చెయ్యాలని మా అధికారులు వచ్చి ఫోటో క్యాప్చర్ చేసి ఆన్లైన్ అప్లోడ్ చేస్తారని అప్పుడు ప్రభుత్వం మీ అకౌంట్లో నిధులు విడుదల చేస్తుందని లబ్ధిదారులకు తెలిపారు. మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం న్నీ జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. సేల్స్ రిజిస్టర్ వెరిఫై చేస్తూ రైతులకు భూ విస్తీర్ణం ప్రకారం మాత్రమే ఎరువులు అందజేయాలని, ఎలా పడితే అలా ఇస్తే కఠిన చర్యలు తప్పవని ఎరువులు అక్రమంగా విక్రయం జరిగితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కలెక్టర్ వెంట ఎంపిడివో శ్రీనివాస్ వర్మ, పంచాయతీ అధికారులు తదితరులు ఉన్నారు.



## వంటగదిని శుభ్రంగా ఉంచుకోవాలి

- మెనూప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి
- ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మించుకోవాలి
- జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్



**సిద్దిపేట రూరల్, ఆగస్టు 2 (సిరి న్యూస్) :** విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించే వంటగదిని శుభ్రంగా ఉంచుకోవాలని,మెనూ ప్రకారం విద్యార్థులకు కచ్చితంగా భోజనం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆదేశించారు. శనివారం పట్టణంలోని 13 మరియు తొమ్మిది వార్డుల్లో పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిని పరిశీలించారు. ఇండ్ల నిర్మాణ వేగంగా జరిగేలా పర్యవేక్షించాలని మున్సిపల్ హౌసింగ్ అధికారులను ఆదేశించారు. కెసిఆర్ నగర్ లోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాల ను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న భోజనంను పరిశీలించారు. స్టోర్ రూమ్ గల వంట సరుకులను, వండడానికి తీసుకువచ్చిన కూరగాయలను పరిశీలించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. విద్యార్థులకు కచ్చితంగా మెనూ ప్రకారం ఆహారాన్ని అందించాలని, వంటగదిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యాలయం ప్రిన్సిపాల్ ఆదేశించారు.




## రైతు బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి

- ప్రతివారం ప్రగతి పై సమీక్షిస్తా
- యూరియా పంపిణీ వివరాలు స్పష్టంగా ఉండాలి





**సిద్దిపేట ప్రతినిధి,ఆగస్టు 2 (సిరి న్యూస్) :** రైతులను ఆర్థికంగా బలోపేతం చేసి, మన జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఉద్యాన, వ్యవసాయ, టిజి ఆయిల్ ఫెడ్ శాఖల అధికారులతో ఆయిల్ పామ్ సాగు, ఫార్మసి రిజిస్ట్రీ అంశాలపై మండల వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,అధికారులకు ఇప్పటికే ఫార్మసి రిజిస్ట్రీ పై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని,దానికి అనుగుణంగా అధికారులు పనిచేయాలని,ఇకపై ప్రతి వారం ప్రగతిపై అధికారుతో సమీక్షిస్తామని తెలిపారు. ఫెర్టిలైజర్ షాప్ లో ప్రతి గ్రామం,తేదీ వారీగా వచ్చిన స్టాక్ వివరాలు ప్రతి రైతు వారిగా యూరియా పంపిణీ వివరాలు స్పష్టంగా నమోదు చేసి జరగాలని, ఏఓ లు తనిఖీ చేసినప్పుడు క్షుణ్ణంగా పరిశీలించి ధ్రువీకరించాలని ఆదేశించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ మాట్లాడుతూ, జిల్లాలో లక్ష్యాన్ని సాధించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,లక్ష్యసాధనలో అవసరమైతే తగిన సహకారం అందించేలా కృషి చేస్తానని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు కొరకు రైతులకు అవగాహన కల్పించి, డిడి లు కట్టించాలని సూచించారు. ఈ సమావేశంలో ఉద్యానవనశాఖ అధికారి సువర్ణ, వ్యవసాయ శాఖ అధికారి స్వరూపరాణి, టిజి ఆయిల్ ఫెడ్ ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ మాయ

- ఎస్సీ కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం
- అధికారుల నిర్లక్ష్యం
- అధికార పార్టీ నాయకుల అండదండలు



**జహీరాబాద్. ఆగస్టు 2 (సిరి న్యూస్)** ; పత్రికా విలేకరుల సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం గారు మాట్లాడుతు జహీరాబాద్ నియోజకవర్గంలో రియల్ ఎస్టేట్ మాయ నడుస్తున్నది బయటి వారందరు వచ్చి ఇక్కడ భూములు కొనుగోలు చేసుకుని అందులో ఉన్న జలవనరులు వాగులు నాళాలు మూసివేస్తు వరద నీరు పోయేందుకు దారి లేకుండా మూసివేస్తున్నారు వీటిని అరికట్టే అధికారులు చోద్యం చూస్తూ కూర్చున్నారు. ఉ:జహీరాబాద్ బైపాస్ నుండి భరత్ నగర్,అల్గోల్ రోడ్డు ప్రక్కన వెంచర్ వేస్తున్నారు ఆ రోడ్డు పైనుండి వచ్చే నీరు క్రిందికి పోయేందుకు కోట్ల రూపాయలు వెచ్చించి ఆర్.అండ్.బి అధికారు లు కల్వర్టు కట్టారు కానీ ఆ నీటి ప్రవాహాన్ని ఆపుతు ఆ కల్వర్టు కు అడ్డంగా రియల్ వ్యాపారులు రోడ్డు నిర్మించారు వారిపైన అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదు అంటే అధికారులు రియల్టర్లతో కుమ్ముక్కైనారు ఇది అంత అధికార పార్టీ నాయకుల అండదండలతో జరుగుతున్నట్లు కనబడుతున్నది ఆర్.అండ్.బి, ఇరిగేషన్ అధికారులు ఆ కల్వర్టు కట్టిన ఆవశ్యకతను గుర్తించాలి అదేవిదంగా అధికారులు తాము పనిచేసేది ప్రజాహితం కోరికని గుర్తించాలి తక్షణమే సర్వే చేసి ఆ గోడను కూలగొట్టి కల్వర్టును ఉపయోగంలోకి తేవాలి లేని యెడల ఆ చుట్టు ప్రక్కల ప్రాంతాలు నీటిలో మునిగే అవకాశాలున్నాయి. ప్లాట్లు కొనేవారు కూడా జాగ్రత్త పడాలి ఇది అంత నీటితో నిండే ప్రాంతం అని గుర్తించాలి,మరియు అల్గోల్ దారిలో కల్వర్టు గతంలో నిర్మించినది ఉన్నా శిథిలావస్థలో ఉన్నది ఆ కల్వర్టు పైన సైడ్ గోడ లేదు వాహన ప్రయాణికులకు అక్కడ వాగు ఉన్నదా దారి ఉన్నదా తెలియని పరిస్థితి ఉన్నది వాగులో పడిపోయి ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయి కాబట్టి తక్షణమే అధికారులు స్పందించి ఆ కల్వర్టుకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్, నాయకులు శివకుమార్,చల్లా శ్రీనివాస్ రెడ్డి,డి.మాణిక్ ప్రభు గౌడ్,ఈశ్వరప్ప,సి.యం.విష్ణువర్ధన్ రెడ్డి,నర్శింహరెడ్డి, విఠల్,ప్రేమ్ కుమార్, తదితరులు ఉన్నారు.




# అధిక ధరలకు యూరియా విక్రయాలు

- పట్టించుకోని వ్యవసాయ అధికారులు

**దౌల్తాబాద్, ఆగస్ట్ 2 (సిరి న్యూస్):** దౌల్తాబాద్ మండలంలో యూరియా కొరత రైతన్నలను వేధిస్తోంది. దీంతో రైతులు యూరియా కోసం ఎగబడుతుండడంతో ఎరువుల దుకాణాదారులు ఎమ్మార్పీ కంటే అధిక ధరలు వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయాధికారులు మాత్రం ఎమ్మార్పీకే యూరియా అమ్మకాలు జరపాలని లేదంటే చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. ఖరీఫ్ సీజను ప్రారంభమై చాలా వరకు పంటలు సాగులో ఉండడంతో రైతులకు యూరియా ఎక్కువగా అవసరం కావాల్సి వచ్చింది. యూరియాకు డిమాండ్ ఏర్పడింది దీంతో బస్తా రూ.266.50 లకు అమ్మాల్సి ఉండగా రూ.310 వరకూ డిమాండ్ చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.పంటలు దక్కించుకోవాలంటే యూరియా అవసరమని, అందుకోసం ఎరువుల దుకాణాలకు వెళితే అధిక ధరలు డమాండ్ చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. ఎరవుల దుకాణ యజమానులు మాత్రం తమకు కంపెనీ వారు ఎరువులతో పాటు గుళికలు కూడా అంటగడుతున్నారని గుళికలు తీసుకుంటేనే మిగిలిన యూరియా సరఫరా చేస్తామని దుకాణ యజమానులు అల్టిమేటం జారీ చేయడంతో తప్పనిసరి స్థితిలో యరియాతో పాటు గుళికలు కూడా కొనుగోలుచేయల్సి వస్తుందన్నారు. ఎమ్మార్పీకే యూరియా అమ్మకాలు జరిగితే తాము నష్టాల బారిన పడాల్సి వస్తుందని ఇలాగైతే వ్యాపారాలు మానుకోవాల్సి వస్తుందని వ్యాపారస్తులు వాపోతున్నారు. మండలంలోని కొన్ని ఎరువుల దుకాణాల్లో యూరియా అధిక ధరలకు విక్రయిస్తున్నారని రైతులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. చూడాలి మరీ వ్యవసాయ అధికారులు ఏ విధంగా స్పందిస్తారో ?

# పుట్టిన గంటలోపు శిశువుకు తల్లిపాలు అందించాలి



**గుమ్మడిదల, ఆగస్టు 2 (సిరి న్యూస్)** : పుట్టిన గంటలోపే శిశువుకు తల్లిపాలు అందించాలని జిల్లా ప్రజా ఆరోగ్య నర్సింగ్ అధికారి మధులత సూచించారు. శనివారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని అన్నారం గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో బాలింతలకు గర్భిణీ స్త్రీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిశువు జన్మించిన గంటలోపే తల్లిపాలను తప్పకుండా అందించాలన్నారు. తల్లిపాలు పిల్లల ఆరోగ్యానికి ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల పుట్టిన శిశువు సరైన పోషణ అంది రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ పుట్టిన గంటలోపు తల్లిపాలు తప్పకుండా అందించాలన్నారు. తల్లి తన పిల్లలకు పాలు ఇవ్వడం వలన కలిగే ప్రయోజనాలను ఇవ్వకపోవడం వల్ల ఏర్పడే పరిణామాలను వారికి వివరించారు. ఈనెల 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు అన్ని గ్రామాలలో ప్రతి ఒక్కరికి తల్లిపాల ప్రాముఖ్యతను వివరించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర విస్తీర్ణ అధికారి శ్రీనివాస్, ఏఎన్ఎం వసంత పాల్గొన్నారు.



# సొంత నిధులతో రోడ్డు నిర్మాణం

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగష్టు 2 (సిరి న్యూస్):** సంగారెడ్డి పట్టణంలోని 34వ వార్డులో ప్రజల ఇబ్బందులను చూసి చలించి వార్డు నాయకుడు అన్వర్ తన సొంత నిధులతో రోడ్ వేయించారు. చిన్న వర్షానికే నీరు నిలిచి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొన్ని సార్లు వాహనదారుడు చిత్తడి వల్ల జారీ పడిపోవడం, చిన్న పిల్లలు పాఠశాలకు వెళ్లాలంటే వారిపై బురద చిత్తడం వంటి ఇబ్బందులను చూసిన అన్వర్ సంబంధిత శాఖ అధికారులకు సమాచారం అందించిన వారు స్పందించకపోవడంతో తానే స్వయంగా తన సొంత నిధులతో రోడ్ వేయించారు. రోడ్ వేయించి తమ ఇబ్బందులు తీర్చిన అన్వర్ కి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం నాడు అన్వర్ తన కాలనీ వాసులు అమీర్, గౌస్, అడ్డు, బాబా, రెహ్మాన్, ఇమాం, అశోక్ లతో కలిసి రోడ్ నిర్మాణ పనులను పరిశీలించారు.

# బ్యాంక్ సిబ్బంది పనితీరును ప్రశ్నించిన రైతు హక్కుల సాధన సమితి అధ్యక్షులు

- ఆర్టీహెచ్ ఎస్ఎస్ అధ్యక్షుడు చిట్యం పల్లి బాలరాజ్

**జహీరాబాద్ ఆగస్టు 2 (సిరి న్యూస్)** : సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ మండల్ కవెలి గ్రామములో గల కెనరా బ్యాంక్ అకౌంట్ కలిగిన రైతుల నమ్మదగిన సమాచారం మేరకు స్పందించిన రైతు హక్కుల సాధన సమితి సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చిట్టెంపల్లి బాలరాజు కెనరా బ్యాంక్ యజమాన్యం పనితీరు ను ప్రశ్నిస్తూ వారు మాట్లాడుతూ అందుబాటులో లేని బ్యాంకు మేనేజర్ అని బ్యాంకు యజమాన్యం తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న తీరును పసిగడుతూ బ్యాంకు యొక్క గేటుకు ముందుగా కంప్యూటర్ సిస్టం పనిచేయటం లేదు బోర్డు పెట్టడం జరిగింది. మేనేజర్ సన్న చిన్నకారి రైతు చిన్నచూపు చూస్తూ వారికి ఎలాంటి లోన్ ఇవ్వడం లేదు. కేంద్ర ప్రవేశపెట్టిన సన్నా సన్న చిన్నకారి బిజినెస్ చేసుకోవడం ముద్ర లోన్ గాని ఇవ్వడం లేదు. ఇకనైనా పై అధికారులు స్పందించి కెనరా బ్యాంకులో అకౌంట్ కలిగిన రైతులకు



సమస్యలు త్వరగా తీర్చే విధంగా చూడాలని అధికారులు ఆదేశించారు.

# 13, 22వ తేదీలలో సదరం శిబిరం

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగష్టు 2 (సిరి న్యూస్) :** 2025 సంవత్సరం ఆగస్టు నెలకు సంబంధించిన యూడిఐడి (సదరం) క్యాంప్ నకు సంబంధించిన తేదీలు 13, 22వ తేదీలలో యూడిఐడి (సదరం) శిబిరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సంగారెడ్డి నందు నిర్వహించబడును. యూడిఐడి పోర్టల్లో పునరుద్దరణ, కొత్తగా ధరఖాస్తు కొరకు నిరంతరం స్లాట్స్ బుక్ చేసుకొనే అవకాశం ఉంది. కావున యూడిఐడి పోర్టల్ ద్వారా స్లాట్ రిజిస్టర్ చేసుకొని తర్వాత ఫోన్ కాల్ ద్వార కానీ మెసేజ్ ద్వారా కానీ మీకు సందేశం అందినవారు మాత్రమే యూడిఐడి క్యాంప్ నకు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సంగారెడ్డి యందు హాజరు కాగలరని తెలుపనైనది. క్యాంప్ నకు వచ్చేవారు స్లాట్ పేపర్, ఆధార్ కార్డ్ జిరాక్స్, పాస్ ఫోటో, సంబధిత మెడికల్ రిపోర్ట్స్ తీసుకొని తప్పనిసరిగా హాజరు కాగలరని సంగారెడ్డి జిల్లా వైద్యాధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.

# మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలు సరైనవి కావు

- ఖండించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగష్టు 2 (సిరి న్యూస్) :** పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి పాదయాత్ర చేసి చిప్ దొబ్బినట్టుంది. అజ్ఞానంలో రేవంత్ రెడ్డితో పోటీ పడుతున్నాడు. జనహిత పాదయాత్ర సభలో మాజీ మంత్రి హరీశ్ రావు పై టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను బిఆర్ఎస్ పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఖండించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలనలో హరీష్ రావు చేసిన అభివృద్ధి పనులు ప్రజలు ముందు ఉన్నాయి. దానికి నిదర్శనమే గత అసెంబ్లీ ఎన్నికల్లో సంగారెడ్డి ప్రజలు ఇచ్చిన తీర్పు అని అన్నారు. హరీష్ రావు ని అనే నైతిక విలువలు లేని మనుషులు మాట్లాడం సిగ్గు చేటు అని, హరీష్ రావు విలువలతో కూడిన రాజకీయాలు చేస్తారు తప్ప మీ లాగా చిల్లర రాజకీయాలు చేసి లబ్ధి పొందాలని చూడరన్నారు. బనకచర్ల ప్రాజెక్ట్ ఇంకా మొదలువ్వక ముందే నిర్మాణం పూర్తయినట్టు బహిరంగంగా మాట్లాడడం సిగ్గుచేటు అని తెలంగాణ సాగునీటి రంగంపై కాంగ్రెస్ పార్టీకి తెలిసింది గాడిద గుడ్డు. అన్నారు. బనకచర్ల నిర్మాణానికి రేవంత్ రెడ్డి మార్గం సుగమం చేస్తుంది నిజం కాదా? బనకచర్లపై మీరు మొద్దు నిద్ర వీడేలా చేసింది హరీష్ రావు కాదా? బనకచర్లతో గోదావరి నీటి విషయంలో తెలంగాణకు అన్యాయం జరుగుతుందని చెప్పింది బీఆర్ఎస్ నాయకులు కాదా? మీ ముఖ్యమంత్రి తన గురువు చంద్రబాబు మెప్పు కోసం ప్రాజెక్ట్ నిర్మాణానికి సహకరించడం రాష్ట్ర అవసరాలను ఫనంగ పెట్టడం కాదా? బనకచర్ల కోసమే మేడిగడ్డకి రిపేర్లు చేయకుండా నీళ్లు వదిలింది వాస్తవం కాదా? మీ రాజకీయ ప్రయోజనాల కోసం తెలంగాణ నీటి వాటాను ఆంధ్రప్రదేశ్ కి తాకట్టు పెట్టడం సిగ్గుచేటు అని మీకు చిత్తశుద్ధి ఉంటే మేడిగడ్డకు వెంటనే మరమ్మత్తులు చేయండి. అదీ చేతకాక పోతే కన్నెపల్లి పంప్ హౌస్ మోటార్లు స్టార్ట్ చేసి రైతులకు నీళ్ళివ్వండి. మీరు చేస్తున్న దొంగ పాదయాత్రలను ప్రజలు నమ్మడం లేదని, ఎక్కడ వెళ్లినా వ్యతిరేకత, అవమానాలు ఎదురవుతుండడంతో మతి భ్రమించి మాట్లాడుతున్నారని అర్థమైందన్నారు.



సంగారెడ్డిలో మీ నాయకుల మధ్య సమన్వయం లేక పాదయాత్ర అట్టర్ ఫ్లాప్ అయ్యింది. ఫోటోలకు ఫోజులు ఇవ్వడం తప్ప మీరు చేసింది ఏమీ లేదన్నారు. పాదయాత్రలు చేసే ముందు మీరు ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీల అమలు ఎప్పుడు చేస్తారో చెప్పండి. రెండేళ్లు గడుస్తున్నా ఏ ఒక్క హామీ అమలు చేయలేదు. మహిళలకు 2500 ఇస్తామని మోసం, ఆసరా పెన్షన్లు 4 వేలు చేస్తామని మోసం, దివ్యాంగులకు 6000 ఇస్తామని మోసం, రైతుబంధు 15000 ఇస్తామని మోసం, పూర్తి రుణమాఫీ చేస్తామని మోసం, రైతు బీమా ప్రీమియం కట్టకుండా మోసం, సన్న వడ్లకు బోనస్ అని చెప్పి మోసం చేసి ఇప్పుడు ఏ మొఖం పెట్టుకుని మహేష్ కుమార్ గౌడ్ పాదయాత్ర చేస్తున్నారన్నారు. తులం బంగారం ఇస్తున్నారని చెప్పుకోవడానికి పాదయాత్ర చేస్తున్నారా? అధికార పార్టీ పాదయాత్ర చేసినట్లు చరిత్రలో లేదు ప్రజల్లో మీకున్న వ్యతిరేకతను గ్రహించే ఈ పాదయాత్ర చేపట్టినట్టు తెలుస్తుంది. కామారెడ్డి డిక్లరేషన్ సంగతేంది మీరు బీసీలకు చేస్తున్న మోసాన్ని చరిత్ర క్షమించదు. బనకచర్ల నిర్మాణం కోసం టీడీపీకి సహకరించాలనుకుంటే ఊరుకునేది లేదు. బనకచర్లకి వ్యతిరేకంగా, తెలంగాణ నీటి హక్కుల కోసం పోరాడేది కేవలం బీఆర్ఎస్ పార్టీనే, బనకచర్లను అడ్డుకొని తీరుతం అన్నరు. తెలంగాణ ప్రజల ప్రయోజనాలు ఆకాంక్షలను గౌరవించే పార్టీ బి ఆర్ ఎస్ మాత్రమే అని అన్నారు. కృష్ణ, గోదావరి నదుల్లో తెలంగాణ హక్కులను కాపాడింది, తెలంగాణ రాష్టానికి శ్రీరామరక్ష కేసీఆర్ అని అన్నారు.



# పలు ప్రైవేటు ఆసుపత్రులపై ఆకస్మిక తనిఖీ

- అనుమతులు లేని క్లినిక్, డయగ్నస్టిక్ సెంటర్ సీజ్
- నిబంధనలు పాటించని ప్రైవేటు ఆసుపత్రులకు నోటీసులు జారీ
- ఇన్‌చార్జి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖా అధికారి డా.కే. నాగనిర్మల



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగష్టు 2 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రులపై పర్యవేక్షణను బలపరచడానికి శనివారం నాడు ఇంచార్జ్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖా అధికారి డా. కే.నాగనిర్మల, డా. శశాంక్ దేశ్పాండే పిఓఎంసిహెచ్ సంగారెడ్డి పట్టణంలోని పలు ప్రైవేటు ఆసుపత్రులను తనికి చేసినారు. గోకుల్ వెంకటేశ్వర సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వినోద్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి, సన్ రైస్ ఆసుపత్రులను సందర్శించారు. ఈ సందర్భంగా డి.యం.ఎచ్.ఓ. ఆసుపత్రుల లోని వివిధ రకాల అనుమతులు, డాక్టర్ల అర్హతలు, స్టాఫ్ లభ్యత, శానిటేషన్, అత్యవసర సేవలు, పేషంట్ రికార్డుల నిర్వహణ ను పరిశీలించారు. బైపాస్ రోడ్ లోని బృందావన్ కాలనీలో అనుమతి లేకుండా నడుస్తున్న సాహితీ క్లినిక్, డయగ్నస్టిక్ ను సీజ్ చేసి రూపాయలు 10,000 జరిమానా విదించడం జరిగినది. వినోద్ మల్టి స్పెషాలిటీ ఆసుపత్రిలో బయో మెడికల్ వెస్ట్ మేనేజ్ మెంట్ నిబంధనల ప్రకారం పాటించని కారణంగా, హాస్పిటల్ లోని డాక్టర్ల వివరాలు డిస్ప్లే చేయలేని కారణంగా నోటీసులు జారీ చేయడం జరిగినది. సన్ రైస్ హాస్పిటల్ లో శస్త్రచికిస్తాలకు అయ్యే కర్చులను ప్రదర్శించక పోవడం వలన తాకీదులు జారీ చేయడం జరిగినది. డి.యం.ఎచ్.ఓ. మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రులు ప్రజలకు నాన్య మైన వైద్య సేవలు అందించాలని, ఏదైనా ప్రైవేట్ వైద్య సంస్త ప్రభుత్వ నియమావళిని పాటించక పోతే వారిపై క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ ఆక్ట్ 2010 ప్రకారము కటిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని అన్ని ప్రైవేట్ ఆసుపత్రులను తనికీ చేయడానికి (7) టీం లను ఏర్పాటు చేయడం జరిగినది అని తెలియజేసినారు.

# జాతీయ రహదారికి మరమ్మతులు

- సిరి దినపత్రికలో మరమ్మతుల బాధ్యత ఎవరిది
- కొత్త ఇనుప కంచె ఏర్పాటు

**గుమ్మడిదల, (సిరి న్యూస్) :** జాతీయ రహదారికి మధ్యలో ఉన్న ఇనుప కంచెను ఏర్పాటు చేస్తున్నారు. జాతీయ రహదారి 765 డి గుమ్మడిదల నుండి అన్నారం వరకు రోడ్డుకు ఉన్న డివైడర్ కు ఇనుప కంచెను ఏర్పాటు చేయడం జరిగినది. తరచూ ప్రమాదాలు జరగడం మూలాన కంచె విరిగిపోవడంతో జాతీయ రహదారి అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. ఈ విషయమై సిరి డిజిటల్ దినపత్రికలో నేషనల్ హైవే మరమ్మత్తుల బాధ్యత ఎవరిది అనే కథనాన్ని సైతం ప్రచురించడం జరిగినది. ప్రస్తుతం దోమడుగు మూలమలుపు వద్ద ప్రమాదాలు జరగడంతో రోడ్డుకు రెండు వైపులా ఉన్న కంచె పూర్తిగా పోవడం జరిగింది. అధికారుల చొరవతో నూతన ఇనుప కంచెను ఏర్పాటు చేశారు.




# పేదవారి కళ నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

**సదాశివపేట. ఆగస్టు 2. (సిరి న్యూస్) :** సదాశివపేట పట్టణంలోని 17వ వార్డులో ఇందిరమ్మ గృహాలకు భూమి పూజ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్య క్షులు మునిపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు, పేదింటి వారి సొంతకలను నెరవేర్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యమైంది అన్నారు. లబ్ధిదారులయైన పోల రాధాబాయి కి లబ్ధిదారుల పత్రం ఇవ్వడం జరిగింది. మాజీ కౌన్సిలర్లు ప్రసన్న శంకర్ గౌడ్, గుండు రవి, కాంగ్రెస్ నాయకులు హాజీ,రఘు,




వసీం,షజ్జి, తుకారం, మధు, యాదగిరి, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ది జనరహిత పాదయాత్ర

- మాజీ ఎమ్మెల్యే శ్రీ క్రాంతి కిరణ్



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 2 (సిరి న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ జనహిత పాద యాత్ర జన రహిత పాదయాత్ర అని మాజీ ఎమ్మెల్యే శ్రీ క్రాంతి కిరణ్ అన్నారు. శనివారం మధ్యాహ్నం జరిగిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మాట్లాడారు. తెలంగాణ పిసిసి వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తలపెట్టిన పాదయాత్ర అందోల్ నియోజక వర్గంలో జనాహిత పాదయాత్ర గా కాకుండా జన రహిత పాదయాత్ర గా జరిగింది. కాంగ్రెస్ కార్యక ర్తల అర్భటమే కానీ వాళ్లు జనాలకు చెప్పింది ఏమి లేదు చేసింది ఏమీ లేదు ఆరు హామీల అమలు గురించీ కానీ తెలంగాణ అభివృద్ధి గురించి గానీ కాంగ్రెస్ పార్టీ ఏమి చేస్తున్నారు చెప్పడం మరచి బిఆర్ఎస్ పార్టీ నేతలు కెసీఆర్, హరీష్‌రావు, కేటీఆర్ లను విమర్శిం చడం ఖండించారు మీనాక్షి నటరాజన్ తెలంగాణ రాష్ట్రములో పాద యాత్ర నిర్వహిస్తూ తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి చేస్తుందో చెప్పడం మరచి పోయినారు జాతీయ రాజకీయాలపై మాట్లాడటం సిగ్గుచేటు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, అర్థ రహిత మాటలు మాట్లాడం బనకచెర్ల ప్రాజెక్టు విషయంలో మాజీ మంత్రి హరీష్ రావు ని విమర్శించడం సిగ్గుచేటు కాంగ్రెస్ ప్రభుత్వంకు బనకచెర్లను అపడం చేత కాక బి ఆర్ ఎస్ నేతలను విర్శిం చడాన్ని తప్పు పట్టారు మీ కాంగ్రెస్ నాయకులు చంద్రబాబుకు ఏజెంట్లుగా పనిచేస్తూ తెలంగాణ రాష్ట్ర నీటి హక్కులు కాలరాస్తున్నారు. మీరు మా నేతలు కెసీఆర్, హరీష్ రావు, కేటీఆర్ లను విమర్శిస్తే చూస్తు ఉరుకోము కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వా సనీయతను కోల్పోయింది. అందుకే కాంగ్రెస్ పార్టీ కొత్త డ్రామా మొదలు పెట్టింది మీరు ఎన్ని డ్రామాలు చేసిన ప్రజలు మిమ్మలని నమ్మే స్థితిలో లేరు స్థానిక సంస్థల ఎన్నికల్లో మీకు తగిన గుణపాఠం చెప్పాలని జనం చుస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నియోజక వర్గంలోని రోడ్లు అన్ని పాడుఅయి రవాణాలకు ప్రజలు అనేక ఇబ్బందులు పడు తున్నారు వాటిని పటించు కొనండి పేరుకు గొప్ప చెప్పుకొని కాంగ్రెస్ సర్కారు ఏర్పాటు అయి మీరు మంత్రి పదవి చేపట్టి ఇన్ని నెలలు గడిచిన మీరు నియోజక వర్గంలో రోడ్ల అభి వృద్ధికి కృషి చేయటం లేదు సిరుర్ బ్రిడ్జి కూలి పోయే దశకు చేరుకున్న మీరు పట్టించు కోవడం లేదు మిమ్మల్ని నమ్ముకొని మీకు ఓట్లు వేసిన ప్రజలకు మీకు నమ్ముకొని మీ కోసం పని చేసిన కార్యకర్తలకు సహితం మీరు మొండి చెయ్యి చూస్తున్నారు. అన్న మాట మాత్రం నిజం దేశానికి రోలు మాడల్ కాంగ్రెస్ సర్కారు కాదు దేశానికి రోల్ మోడల్ కెసిఅర్ పదేళ్ల బి ఆర్ ఎస్ పాలన ఆని అన్నారు ఈ మీడియా సమావేశంలో బి ఆర్ ఎస్ నాయకులు పి. జైపాల్ రెడ్డి గారు, బి. వీరప్ప, చాపల వెంకటేశం, మాచర్ల విజయ్ కుమార్, నాగ రత్నం గౌడ్, ఖాజా పాషా, నయికోటి భాస్కర్, బిర్ల శంకర్, మహేష్ యాదవ్, రొయ్యల సత్యం, యం.డి. గౌరే, రఫిక్, మొగులయ్య, సటికే రాజు, దాసరి దుర్గేశ్, ఇమ్రాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# చెత్త చెదారం తొలగింపు



- సిరి న్యూస్ కథనానికి స్పందన
- వీరభద్ర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి

**గుమ్మడిదల రూరల్ , ఆగస్టు 2 ( సిరి న్యూస్) :** ఆలయం బయట చెత్తాచెదారంతో నిండిపోయిన చెత్తను తొలగించారు. సిరి న్యూస్ డిజిటల్ దినపత్రికలో వీరభద్ర స్వామి ఆలయం బయట చెత్తాచెదారంతో నిండిపో తుంది అనే కథనాన్ని ప్రచురించడం జరిగిన విషయం విధితమే. గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని బొంతపల్లి వీరభద్ర స్వామి ఆలయం బయట ఉన్న వాహనాల పార్కింగ్ వద్ద చెత్తను పారబోయడం మూలాన ఈగలు దోమలతో దుర్గంధ పూరిత వాసన వెదజల్లుతున్నాయి. భక్తులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న విషయాన్ని సిరి న్యూస్ డిజిటల్ దినపత్రికలో ప్రచు రించడం జరిగింది. బొంతపల్లి వీరభద్ర స్వా మి ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి స్పందించి సిబ్బందితో చెత్త చెదారం తొలగిం చాలని ఆదేశించడంతో అక్కడినుండి చెత్తను పూర్తిగా తొలగించారు.




వీరభద్ర స్వామి ఆలయ బయట చెత్తాచెదారం

గుమ్మడిదల రూరల్, జూలై 27 (సిరి న్యూస్): వీరభద్ర స్వామి ఆలయప్రాంతంలో చెత్తాచెదారంతో నిండిపోతుంది. ఆలయం లోని చెత్తనంతా ఆలయం బయట ఉన్న వాహనాల పార్కింగ్ వద్ద చెత్తను పారపో యడం మూలాన ఈగల దోమలతో దుర్గంధ పూరిత వాసన వెదజల్లుతున్నాయి భక్తులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి ఆలయం బయట ఉన్న సత్రాలు సైతం పర్యవేక్షణ లేక పోవడం మూలాన చెత్తా చెదారంతోపాటు చెట్ల పొదలతో నిండిపోయాయి. ఆలయ అధి కారులు తగు చర్యలు తీసుకొని భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరుతు న్నారు.

# గంజాయి సాగు చేస్తే జైలుకే



**నారాయణఖేడ్ ఆగస్టు 2 (సిరి న్యూస్) :** నారాయణఖేడ్ నియోజకవర్గం లోని కంగ్టి,కల్హేర్, నాగల్ గిద్ద మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని రైతుల పొలాల వద్దకు వెళ్లిన ఎస్ఐ లు క్షేత్రస్థాయిలో పత్తి పంట కంది పంటలో గంజాయిని ఏమైనా వేశారా అని పరిశీలించారు. రైతులకు ప్రజలకూ పత్తి, కంది పంటలో అంతర పంటగా గంజాయి సాగు చేసినట్లయితే కఠిన చర్యలు చర్యలు తీసుకుంటామని ఈ మండలాలకు చెందిన ఎస్ఐలు తెలిపారు. ఎవరైనా గంజాయి నీ సాగు చేసిన, రవాణా చేసినా, ఎవరికైనా అమ్మిన లేదా ఎవరి దగ్గరైనా కొన్న కేసు నమోదు చేసి జైల్ కు పంపించడం జరుగుతోంద న్నారు. అంతేకాకుండా ప్రభుత్వం నుండి వచ్చే ఉచిత పథకాలు రద్దు చేయబ డతాయన్నారు. రైతు బంధు, కరెంట్ కనెక్షన్, పంట బీమా లాంటి ప్రభుత్వ పథకాలు నిలిపివే బడతాయన్నారు. వారి పై ప్రత్యేక నిఘా ఉంచడమే కాకుండా ఎవరైనా పత్తి చేనులో గానీ , కంది చేను లో గానీ అంతర్ పంట గా గంజాయి సాగుచేసిన ఎవరికన్నా సమాచారం తెలిస్తే వెంటనే పోలీస్ వారికి తెలియజేయాగలరని వారి వివరాలు కూడా గోప్యంగా ఉంచబడితాయని కంగ్టి,మానూర్, నాగలిగిద్ద ఎస్ఐ లు ఓ ప్రకటనలు తెలిపారు. ఎవరైనా గుట్టు చప్పుడు కాకుండా సాగు చేసిన రవాణా చేసిన స్థానిక పోలీస్ స్టేషన్లకు సమాచారం ఇవ్వగలరని వారు కోరారు.

# రైతులు అధికారుల సూచనలు పాటించాలి

- మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్



**ఝరాసంగం ఆగస్టు 2 (సిరి న్యూస్) :** రైతులు సాగు చేస్తున్న పప్పు దినుసులు పంటలను తెగుళ్ల నుంచి కాపాడుకునేందుకు వ్యవసాయ వ్యవసా య శాఖ అధికారుల సూచనలు, జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కప్పాడ్ గ్రామ వ్యవసాయ రైతులు సాగు చేస్తున్న పత్తి,సోయాబీన్ పంటలను పరిశీ లించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ అధిక యూరియా ఎరువును నివారించాలన్నారు. పంటలకు తెగులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సలహాలు చేశారు. వ్యవసాయ విస్తీర్ణ అధికారి హరికృష్ణ, రైతులు రమేష్,నర్సింలు,కృష్ణ తదితరులు ఉన్నారు.

# శిశుమందిర్‌లో పూర్వవిద్యార్థులఆత్మీయ సమ్మేళనం

**నారాయణఖేడ్ ఆగస్టు 2 (సిరి న్యూస్) :** నారాయణఖేడ్ పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో 2003,2004 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు..ఈ సందర్భంగా పాఠశాలలో పూర్వ విద్యార్థులు రెండు లక్షల విలువైన సీసీ కెమెరాలను ఎలక్ట్రిక్ బెల్ ను ఏర్పాటు చేయడం జరిగింది. వారికి విద్యాబుద్ధులు నేర్పించిన పూర్వ ఆచా ర్యులకు మాతాజీలకు సన్మానం చేశారు. ఇందుకుగాను పూర్వ విద్యార్థులను పాఠశాల ప్రబంధకారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వచార్యులు , పూర్వ విద్యార్థులు, పాఠశాల ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.